## కాంగ్రెస్‌లో చేరిన జీఆర్ శ్రీనివాస్‌రెడ్డి



**నవతెలంగాణ-జోగిపేట**

అందోల్ మండల పరిధిలోని డాకూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకుడు జీఆర్ శ్రీనివాస్‌రెడ్డి బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సి.దామోదర్ రాజనర్సింహ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయనకు పార్టీ కండువా కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన శ్రీనివాస్‌రెడ్డి.. కొంతకాలం నుంచి బీఆర్ఎస్‌లో కొనసాగుతున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ పద్మనాభరెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్‌లు జగన్మోహన్ రెడ్డి, నరేందర్‌రెడ్డి, నాయకులు మధుసూధన్‌రెడ్డి, జోగిపేట కౌన్సిలర్ చిట్టిబాబు, మాజీ ఎంపిటిసి కళాలి రమేష్ గౌడ్ తదితరులున్నారు.

## ఎదురెదురు వాహనాలు ఢీ.. వ్యక్తి మృతి







**నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్**

ఎదురెదురుగా వస్తున్న బైక్, టాటాఏస్ వాహనాలు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామ శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బండ చెర్లపల్లి గ్రామానికి చెందిన నాగరాజు.. గుర్రాల గొందిలో పని చేసి మధ్యాహ్నం తినడానికి బండచర్లపల్లి గ్రామానికి బైక్‌పై వస్తున్నాడు. ఈ క్రమంలో పుల్లూరు నుంచి మల్యాల గ్రామానికి టాటాఏస్ వాహనం వస్తుండగా.. రెండు వాహనాలు ఎదురెదురై ఢీకొట్టుకున్నాయి. దాంతో బైక్‌పై ఉన్న నాగరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతుని భార్య బాలమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రేపటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



**నవతెలంగాణ-సంగారెడ్డి**

ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ హక్కును ఎన్నికల సంఘం కల్పించిందని జిల్లా కలెక్టర్ కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఈ నెల నాలుగు నుంచి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగనున్నట్టు తెలి పారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి కార్యాలయం లో జహీరాబాద్ మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఉద్యోగ ంలకు పోస్టల్ బ్యాలెట్ కేటాయింపులు కలెక్టర్ పరి శీలిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల సం ఘం మార్గ దర్శ కాలు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపా రు. జహీరాబాద్ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజ కవర్గాల్లో ఆయా ఆర్డీవో కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ సెంటర్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ దర ఖాస్తు చేసు కున్న వారందరికీ ఓటు వేసే సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. ఆదివారం కూడా ఈ సెంటర్లు పనిచేస్తాయన్నారు.

**రెండో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి..**

జిల్లాలో రెండో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయినట్టు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. జిల్లాలో మొత్తం 2885 ఈవీఎంల వీవీప్యాట్ రెండో ర్యాండమైజేషన్ పూర్తయినట్టు తెలిపారు. వాటిని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు పంపి నట్లు తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమక్షంలో నిర్వహించడం జరిగిందన్నా. నారా య ణఖేడ్‌లో 298, అందోల్‌లో 313, జహీరాబాద్ 313, సంగారెడ్డి 281, పటాన్చెరువు 411, మెదక్ 3 జహీరాబాద్ 2లో బీయులు అదనంగా ఉండడంతో మొత్తం జిల్లాలో 2885 ఈవీఎంలు వీవీప్యాట్‌ల ర్యాండమైజేషన్ పూర్తిచేసి ఆయా నియోజకవర్గ కేంద్రాలకు పంపినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి



**నవతెలంగాణ-గజ్వేల్**

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని.. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వ హించాలని మెదక్ లోకసభ నియోజకవర్గం జనరల్ అబ్జర్వర్ సమీర్ మాధవ్ కుర్కోటి అన్నారు. గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గంలో గురువారం పర్యటించి ఎన్నికల ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్‌లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పిఒ, ఎపిఒ లతో మాట్లాడుతూ.. ఎన్నికల పోలింగ్ రోజు పోలింగ్ ప్రక్రియలో అతికీలకంగా వ్యవహరించేది ఎన్నికల ప్రిసైడింగ్ అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులేనన్నారు. ఈవీఎంల మేనేజ్మెంట్, ప్రిసైడింగ్ అధికారుల డైరీ, మాక్ పోలింగ్, పోలింగ్ శాతం రిపోర్ట్స్ పంపడం, ఓటింగ్ ప్రారంభం, ముగింపు తదితర అన్ని రకాల నివేదికలను ఎన్నికల సంఘం గైడెన్స్ ప్రకారం అందించాలని.. అందుకు ఈ శిక్షణ కార్యక్రమాలలో పూర్తిగా అవగాహన పొందాలన్నారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో ఏర్పాటుచేసిన ఈవీఎంస్ స్ట్రాంగ్ రూమ్ డిస్ట్రి బ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగ కుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, పోలింగ్ ఒకరోజు ముందే సాయంత్రం నాలుగు గంటలలోపు పోలింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేయాలన్నారు. జనరల్ అబ్జర్వర్ వెంట గజ్వేల్ ఎఆర్ఓ, ఆర్డీవో బన్సీలాల్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మున్సిపల్ మాజీ చైర్మెన్



**నవతెలంగాణ-సదాశివపేట**

సదాశివపేట మున్సిపల్ మాజీ చైర్మెన్ పిల్లోడి జయమ్మ, వారి కుమారుడు మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్, ప్రస్తుత కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథంతో పాటు మాజీ కౌన్సిలర్ వాజీద్, పిల్లోడి విశ్వనాథం తన అనుచరులతో కలిసి మాజీ ఎమ్మె ల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి జగ్గారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్య క్షుడు మున్సిపల్ సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, మండల అధ్యక్షుడు సిద్ధన్న, మండల ఉపాధ్యక్షుడు విటల్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు



**నవతెలంగాణ-ఐడీఏబొల్లారం**

బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కాలనీ వాసులు గురువారంబీఆర్ఎస్‌లో చేరారు. మాజీ జెడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొలను రవీందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో అశోక్, యోహాన్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


## బీజేపీ వస్తే.. సామాన్యుల నడ్డీ విరగడం ఖాయం




**నవతెలంగాణ-జహీరాబాద్**

కేంద్రంలో మరోమారు బీజేపీ ప్రభుత్వం వస్తే.. సామా న్య ప్రజలను నడ్డి విరగడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి సిద్ధం ఉజ్వల రెడ్డి ఆరో పించారు. సీపీఐ ఆధ్వర్యంలో ఇండియా అభ్యర్థుల గెలుపు కోసం గురువారం ఏర్పాటుచేసిన బహిరంగ సభకు సీపీఐ రాష్ట్ర నాయకులు నరసింహతో కలసి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అబద్ధపు ప్రకటనలు చేస్తూ పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. రోజుకో రకమైన విద్వేషపూరితమైన ప్రక టనలు చేస్తూ ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు చూస్తున్నదని.. దీన్ని ప్రజలు తమ ఓటు అనే ఆయు ధంతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీలు, కార్యకర్తలు నిబ్బత కలిగిన వారని.. ఎప్పుడూ అధికారంలో లేకపోయినప్పటికీ తమ నిర్దతను ఎక్కడ కూడా కోల్పోరన్నారు. ఇది వారికున్నటువంటి క్రమశిక్షణ అని కొని యాడారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను మెజా ర్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ యాదవ్, సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్య ద్ జలాలుద్దీన్, నాగిరెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## సింజెంటా ఎన్‌కే-6802తో అధిక దిగుబడులు





**నవతెలంగాణ-మద్దూరు**

మొక్కజొన్న పంటలో సింజెంటా ఎన్‌కే-6802 వెరైటీ రకంతో అధిక దిగుబడులు సాధించొచ్చని టీ.ఎం సతీష్ తెలిపారు. సిద్ధిపేట జిల్లా మద్దూరు మండలంలోని వల్లం పట్ల గ్రామంలో రైతు నారదాసు రవి సాగు చేసిన సింజెంటా ఎన్‌కే-6802 మొక్కజొన్న పంటను గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించా రు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. ఎన్‌కే-6802 రకం వెరైటీ అధిక బరువున్న గింజలను కలిగి ఉంటుంద న్నారు.తద్వారా దిగుబడి అధికంగా వస్తుందన్నారు. అంతేకాకుండా తెగుళ్లను కూ డా సమర్థవంతంగా తట్టుకునే శక్తిని కలిగి ఉన్నదన్నారు. దీంతో ఈ వెరైటీ ఒక ఎకరాకు సుమారు 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. వానాకాలంలో ఎన్‌కే-6802తో పాటుగా ఎన్‌కే-6110, ఎస్6668 ప్లస్ రకం విత్తనాలు వేసుకుంటే రైతులు అధిక దిగుబడులు సాధించొచ్చని టీ.ఎం సతీష్‌తోపాటుగా ఎండీఓ పిల్లి చిరంజీవి, భైరాన్‌పల్లికి చెందిన ఆదర్శ రైతు సీహెచ్ రాజు అన్నారు. వివిధ గ్రామాల ప్రజలు సుమారు 150 మందికి పైగా ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో పాల్గొన్నారు.

# ఆగస్టు 15న..
# సిద్దిపేటకు స్వాతంత్ర్యం

## ఆ రోజున రెండు లక్షల రుణమాఫీ చేస్తా





- హరీశ్‌రావు రాజీనామా చేస్తే సిద్దిపేటకు స్వాతంత్ర్యం వొచ్చినట్టే
- రాష్ట్రానికి మోడీ ఇచ్చింది గాడిద గుడ్డునే..
- బీజేపీ, బీఆర్ఎస్ పగటిపూట వేరు కావొచ్చు... రాత్రిపూట ఒక్కటే
- సిద్దిపేట కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

**నవతెలంగాణ-సిద్దిపేట**

'ఆగస్టు 15లోగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాను. ఆ రోజే దేశానికి స్వతంత్రం వచ్చింది. సిద్ధిపేట శనీశ్వరరావు హరీశ్‌రావు రాజీనామా చేస్తే సిద్ధిపేట ప్రజలకు కూడా స్వాతంత్ర్యం వస్తుంది. అదే రోజు రైతులు రుణాల నుంచి విముక్తి పొందుతారు' అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ప్రచారంలో భాగంగా సిద్దిపేట పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద జరిగిన కార్నర్ మీటింగ్‌కు ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఇందిరా గాంధీని మెదక్ నుంచి గెలిపిస్తే ఆమె ప్రధానై.. వందలాది ఫ్యాక్టరీలను ఇచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిందన్నారు. ఢిల్లీ దొర మోడీ, దుబ్బాక దొర రఘునందన్‌రావు ఇక్కడి ప్రజలకు ఇచ్చింది గాడిద గుడ్డేనని దుయ్యబట్టారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హెూదా అడిగితే మోడీ ఏమి ఇవ్వలేదన్నారు. ఇక్కడ కేసీఆర్, హరీశ్ రావు, రఘునందన్‌రావులు పాలిస్తున్నారని రావుల కోసమే ఈ ప్రాంతం ఉందా అని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు పగటిపూట వేర్వేరు పార్టీలు అని..రాత్రిపూట మాత్రం రెండూ ఒకటేనన్నారు. సొంత భూములు గుంజుకొని, ఏటిగడ్డ కిష్టాపూర్ రైతులకు బేడీలు వేయించి, వందల ఎకరాలు ఆక్రమించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని డిపాజిట్ రాకుండా ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆనాడు కాశీం రజ్వీ ఎలాగో.. మామ అల్లుళ్లకు వెంకట్రామిరెడ్డి కూడా అలాంటి వాడేనని ఆరోపించారు. మొదటిసారి గడీలను బద్దలు కొట్టే అవకాశం సిద్ధిపేట ప్రజలకు వచ్చిందన్నారు. అక్రమ కేసులు పెట్టి, ఎన్ని సమస్యలను సృష్టించినా కాంగ్రెస్ జెండా పట్టుకుని ఉన్న వారికోసమే నేను ఇక్కడికి వచ్చినట్టు చెప్పారు. 45 ఏండ్లు మామా అల్లుళ్ళు సిద్దిపేటకు శనిలా దాపురించారని కేసీఆర్, హరీశ్‌రావును ఉద్దేశించి అన్నారు. కరీంనగర్ నుంచి వచ్చిన వెంకట్రామిరెడ్డికి ఇక్కడ అవకాశం ఎందుకు కల్పించారన్నారు. సిద్దిపేట ప్రాంతంలో పోటీలో ఉండటానికి ఒక్కరు కూడా లేరా అని ప్రశ్నించారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీ బిడ్డలకు మంత్రి పదవులు ఇచ్చానన్నారు. 16 కార్పొరేషన్లకు చైర్మన్‌లను నియమించానని, నీలం మధను లక్ష మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. మధు గెలిస్తే ముదిరాజులకు మంత్రి పదవి ఇస్తానని, బీసి డి నుండి ఏలో చేరుస్తానన్నారు. ముఖ్యమంత్రి అయిన వెంటనే ప్రగతి భవన్ ముల్ల కంచెలను తొలగించి జ్యోతిరావు పూలే పేరు పెట్టానని, పార్టీలో కష్ట పడ్డ వారికి ఫలితం ఉంటుందన్నాడు. అంతకు ముందు మంత్రి కొండా సురేఖ, కోదండరాం, పూజల హరికృష్ణ, నీలం మధు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ స్థాపకులు కోదండరాం, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే రోహిత్, నాయకులు నర్సారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి, పూజల హరికృష్ణ, ఎలక్షన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్, అద్దంకి దయాకర్, మదన్‌రెడ్డి,శ్రీనివాస్‌గౌడ్, హనుమంత రావు, తాడూరి శ్రీనివాస్, గూడూరు శ్రీనివాస్, దరిపల్లి చంద్రం, అత్తు, గాడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెదక్‌పై అటెన్షన్
# మూడు పార్టీల్లో టెన్షన్

రాష్ట్రంలో అందరి చూపు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంపైనే ఉంది. కేసీఆర్, రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మెదక్ లోక్‌సభ స్థానాన్ని ఎవరు కైవసం చేసుకుంటారో చూడాలి. బీజేపీ సైతం గెల్వాలని తాపత్రయపడుతోంది. త్రిముఖ పోటీ జరుగుతున్నప్పటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే ప్రధాన పోటీ ఉండొచ్చనేది రాజకీయ విశ్లేషణ. 18.12 లక్షల మంది ఓటర్ల తీర్పు ఎటు వైపు మొగ్గు చూపుతుందో అంతు చిక్కట్లేదు. మూడు ప్రధాన పార్టీలు కూడా మెదక్‌పైనే అటెన్షన్ పెటాయి. ప్రచారం జోరందుకోవడంతో ప్రజల నాడి అర్థం కాక మూడు పార్టీల్లోనూ టెన్షన్ మొదలైంది.

- బలమైన అభ్యర్థుల్ని బరిలో దింపిన పార్టీలు
- కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య త్రిముఖ పోటీ
- 1812858 మంది ఓటర్ల తీర్పు ఎటువైపో..?
- ముమ్మర ప్రచారంలో మూడు పార్టీలు
- బీఆర్ఎస్ గెలిచే స్థానాల్లో మెదకే పస్టది
- కాంగ్రెస్‌లో గెల్వాలనే పట్టుదల...బీజేపీకి అనుకూలత కష్టమే

**నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి**

**18.12 లక్షల మంది ఓటర్లు**

మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో 1812858 మంది ఓటర్లున్నారు. లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో పటాన్‌చెరు, సంగారెడ్డి, మెదక్, నర్సాపూర్, గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట ఏడే అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఆయా నియోజకవర్గాల వారిగా ఓటర్లను పరిశీలిస్తే... గజ్వేల్‌లో 279489 మంది, సిద్దిపేటలో 236474 మంది, దుబ్బాకలో 199236 మంది, మెదక్‌లో 216748 మంది, నర్సాపూర్‌లో 226154 మంది, సంగారెడ్డిలో 247338 మంది, పటాన్‌చెరులో 407419 మంది ఓటర్లున్నారు. వీరిలో 895777 మంది పురుషులుండగా 916876 మంది మహిళలు, 205 మంది ఇతరులున్నారు. వీరిలో మే 13న ఓటింగ్‌లో పాల్గొనే సంఖ్య ఎంత అనేది చూడాలి.

**2019 లోక్‌సభ ఎన్నికల్లో పోలైన ఓట్లు..**

2019లో జరిగిన మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో ఆయా ప్రధాన పార్టీలకు వచ్చిన ఓట్లను పరిశీలిస్తే బీఆర్ఎస్‌దే పై చేయిగా ఉంది. పోలైన ఓట్లల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి 596048 ఓట్లు వచ్చాయి. అంటే 51.82 శాతం మంది బీఆర్ఎస్‌కు ఓట్లేశారు. కాంగ్రెస్ పార్టీట అభ్యర్థిగా పోటీ చేసిన గాలి అనిల్ కుమార్‌కు 279621 ఓట్లు మాత్రమే వచ్చాయి. అంటే 24.31 శాతం ఓట్లు మాత్రమే కాంగ్రెస్‌కు పోల య్యాయి. ఇక బీజేపీ నుంచి పోటీ చేసిన రఘు నందన్‌రావుకు 201567 ఓట్లు మాత్రమే వచ్చాయి. అంటే 17.52 శాతం మందే బీజేపీ వైపు నిలిచారు.



**ఉద్దండులైన అభ్యర్థులు..**

మెదక్ పార్లమెంట్ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో మూడు ప్రధాన పార్టీ నుంచి ఉద్దండులైన వాళ్లే పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డి పోటీ చేస్తున్నారు. ఆయన ఉమ్మడి మెదక్ జిల్లాలో కలెక్టర్‌గా జాయింట్ కలెక్టర్‌గా పనిచేశారు. నియోజకవర్గమంతటా పరిచయస్తులుగా ఉన్నారు. ఆర్థికంగా వనరులు పుష్కలంగా ఉన్న వెంకట్రాంరెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకెళ్తున్నారు. రూ.100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తానంటూ భరోసా ఇస్తున్నారు. అదే విధంగా కాంగ్రెస్ అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్ పోటీ చేస్తున్నారు. బీసీల్లో ముదిరాజ్‌ల ఓట్లు అధికంగా ఉండడంతో మధు తనకు కలిసొస్తుందనే భరోసాతో ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున అమలు చేసిన ఆరు పథకాలపై నమ్మకం పెట్టుకున్నారు. బీసీ బిడ్డగా ప్రజల్లోకి వెళ్తూ మద్దతు కూడగడుతు న్నారు. ఇందిరాగాంధి ఎంపీగా గెల్చిన మెదక్ స్థానం నుంచి నీలం మధును పార్లమెంట్‌కు పంపి రాహుల్ గాంధీకి గిఫ్ట్ ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇక బీజేపీ నుంచి గతంలో పోటీ చేసిన రఘునందన్‌రావు పోటీ చేస్తున్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు.

**సిట్టింగ్ నిలుపుకోవాలని బీఆర్ఎస్ వ్యూహం..**

మెదక్ ఎంపీగా ఐదు సార్లు గెల్చిన బీఆర్ఎస్ ఆరో సారి గెల్చి డబుల్ హట్రిక్ కొట్టాలని చూస్తుంది. మెదక్ పరిధిలో ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలున్నారు. కేసీఆర్, హరీశ్ రావు సొంత ఇలాక మెదక్ లోక్‌సభ నియోజకవర్గం. హరీశ్ రావు పోల్‌మేనేజ్‌మెంట్ ఇతర పార్టీల అంచనా లకు మించి ఉంట ంది. అదే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు కారణమైంది. కేసీఆర్ సైతం రాష్ట్రంలో చేపట్టిన రైతు భరోసా యాత్ర కూడా కలిసొస్తుందని చూస్తున్నారు. ఆరు గ్యారంటీల అమ ల్లో కాంగ్రెస్ వైఫల్యం చెందిందనే విషయా ల్ని ప్రచారంలో ప్రధానాంశం చేయడం ద్వారా కాంగ్రెస్ పట్ల ఓటర్లు మొగ్గు చూపకుండా జాగ్రత పడుతున్నారు. రైతాంగ సమస్యల్ని ఎత్తి చూపుతూ ఓట్లు పొందేలా హరీశ్‌రావు ప్రచారం సాగు తోంది. సభలు, రోడ్‌షోలకు భారీ జనం తంలిరావడం కూ డా అనుకూలాంశంగా బీఆర్ఎస్ బావిస్తుంది. కాంగ్రెస్ బీసీ కార్డు ప్రయోగిస్తున్నందన ఓసీ వర్గాలను తమ వైపు తిప్పుకుంటుంది.



**కాంగ్రెస్‌లో గెలవాలనే పట్టుదల..**

మెదక్ ఎంపీ స్థానాన్ని గెలవాలనే పట్టుదల కాంగ్రెస్‌లో కనిపిస్తుంది. నీలం మధు ముదిరాజ్ అంశాన్ని ప్రచారంలోపెడుతున్నారు. నియోజ కవర్గంలో ఉన్న ముదిరాజ్‌లతో పాటు బీసీ బిడ్డగా ప్రచారం చేస్తూ ఆ వర్గం ఓట్లు రాబట్టేందుకు ప్రయతిస్తున్నారు. బీసీ కార్డ్ వర్కవుట్ అయితే కాంగ్రెస్ గెలుపు ఈజీ అనేది ఆ పార్టీ అంచనాగా తెలుస్తోంది. మరో పక్క నాలుగు నెళ్లల్లోనే ఆరు గ్యారంటీల్లో నాలుగు అమలు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేస్తున్నారు. మెదక్‌పై ఫోకస్ పెట్టిన రేవంత్‌రెడ్డి నీలం మధు నామినేషన్‌కు రావడమే కాకుండా సిద్దిపేట జిల్లాలో గురువారం రోడ్‌షో కార్నర్ సభలో కూడా పాల్గొన్నారు. మెదక్‌లో కాంగ్రెస్ గెలిస్తే బీఆర్ఎస్‌ను కేసీఆర్ సొంత జిల్లాల్లోనే బలహీన పర్చాలనేది సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహంగా చెబుతున్నారు. కాంగ్రెస్‌ను తరచూ కార్నర్ చేస్తూ వస్తున్న హరీశ్‌రావు, కేసీఆర్ సొంత ఇలాకలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని చూస్తున్నారు.

**సానుభూతి, మోడీ గాలిపైనే బీజేపీ ఆశలు**



అభ్యర్థి రఘునందన్‌రావు రెండు ఎన్నికల్లో ఓటమి పాలయా ్యరు. అందుకే ఆయన ప్రజల్లో సాను భూతిని పొందేందుకు ప్రయత్నిస్తు న్నారు. ప్రధాన పోటీదారులైన బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిపై వ్యక్తి గత ఆరోపణలు చేస్తున్నారు. బీఆర్ ఎస్ గత వైఫల్యాల్ని ప్రచారంలోకి తెస్తున్నారు. మల్లన్న సాగర్ ముంపు సమస్యను ఎత్తిచూపుతున్నారు. మరో పక్క సీఎం రేవంత్‌రెడ్డిపై కూడా విమర్శలు చేస్తున్నారు. అలాగే ప్రధాని మోడీ గాలి వీస్తుందనే ఆశతో ఉన్నారు. యూత్ ఓట్లు తమకే పడతాయని బావిస్తున్నారు. అయితే దుబ్బాక ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిస్తే అమలు చేస్తామని చెప్పిన హామీలేవీ అమలు చేయలేదు. హామీల గురించి ప్రజల్లో వ్యతిరేకత కనిపిస్తుంది. పెరిగిన ధరల ప్రచారం కూడా పడనుంది.

## మతం పేరుతో ఓట్లడుగుతున్న బీజేపీకి బుద్ధి చెప్పాలి

- పదేండ్లు అధికారంలో ఉన్నా దేశానికి గానీ, రాష్ట్రానికి గానీ ఒరగబెట్టిందేమీ లేదు
- ఓ ఎన్నికల్లో ఓటుతో బీజేపీకి బుద్ధి చెప్పాలి
- మంత్రి దామోదర రాజరాజనర్సింహ



**నవతెలంగాణ-పటాన్‌పల్లి**

మతం పేరుతో రాజకీయం చేస్తున్న బీజేపీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి మంత్రి దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌లు పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలోని ఆర్ఎస్ ఫంక్షన్ హాలులో గురువారం జరిగిన ఆందోల్ నియోజకవర్గ కాంగ్రెస్ యువత విస్తృత సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ తొమ్మిదిన్నర ఏండ్లు అధికారంలో ఉన్నా.. దేశానికి గానీ, మన రాష్ట్రానికి గానీ చేసిందేంతఃలేదన్నారు. పైగా అభివృద్ధిలో పదేండ్లు వెనుకకు తోసి.. మణిపూర్ లాంటి రాష్ట్రాల్లో మత కలహాల పేర చిచ్చులు రేపి మరణకాండను సృష్టించిందని ఆరోపించారు. హిందూ మతం పేరుతో జైశ్రీరామ్ అంటూ.. దేవుడి పేరుతో ఓట్లు అడుతున్న బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రస్తుత జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బి.బి పాటిల్.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లు ఎంపీగా ఉండి ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. గత నెల 30న అల్లాదుర్గం శివారులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ వేదిక ద్వారా.. మూడోసారి అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రధాని మోడీ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉన్నదన్నారు. రెండు పర్యాయాలుగా దేశానికి ప్రధానిగా ఉంటూ 40 లక్షల ఉద్యోగాలను ఎందుకు నియామకాలు చేపట్టలేదన్నారు. 400 ఎంపీ సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేందుకు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. ఇదే జరిగిఏ బడుగు బలహీన వర్గాల వారికి రక్షణ కరువవుతుందన్నారు. కాబట్టి ప్రజాస్వామ్య రక్షణకు.. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదన్నారు. కాబట్టి ఈఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సురేస్ షెట్కర్‌నే గెలిపించాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు రమేష్ జోషి, జెడ్పీటీసీ పత్రి అపర్ణ శ్రీకాంత్, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు కాజా, ఉమ్మడి రేగోడుమండల మాజీ ఎంపీపీ పత్రి విట్టల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగమేశ్వర్, స్టీఫెన్, ఈర్నెట్టి వీరన్న, సత్యం, శేఖర్, సత్యం, హర్షవర్ధన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఆయా మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీని ఓడిస్తేనే కార్మికులకు భవిష్యత్తు





**నవతెలంగాణ-పటాన్‌చెరు**

బీజేపీని ఓడిస్తేనే కార్మికులకు భవిష్యత్తు ఉంటుందని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య అన్నారు. పట్టణంలోని శ్రామిక భవన్‌లో గురువారం జరిగిన పార్లె ఆగ్రో పరిశ్రమ కార్మికుల జనరల్ బాడీ సమావేశం లో రాజయ్య మాట్లాడుతూ.. ఈ పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. బీజేపీని ఓడిస్తేనే కార్మికులకు భవిష్యత్తు ఉంటుందన్నారు. అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికులను ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికుల హక్కులను కాలరాశారన్నారు. దేశంలో నిరుద్యోగుల పరిస్థితి ఘోరంగా ఉన్నదన్నారు. ధరలు విపరీతంగా పెరిగయన్నారు. ప్రయివేటు విధానాల వల్ల దేశ సంపద నష్ట పోతున్నామన్నారు. రాబోయే కాలంలో కార్మికులందరూ తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సంతోష్ కుమార్ గౌడ్, రాజశేఖర్, సుచిత్, కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల కోసమే ఫ్లాగ్ మార్చ్







**నవతెలంగాణ-ఝరాసంగం, న్యాల్కల్**

శాంతి భద్రత పరిరక్షణ కోసం పోలీసులు ఉన్నారని, ప్రజలకు నమ్మకం కలిగించడం కోసమే పోలీసు కవాతు నిర్వహించడం జరుగుతుందని జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం, న్యాల్కల్ మండలంలోని ఎల్గోయి, రేజింతల్, గుంజేటి గ్రామాల్లో సిఏపిఎఫ్, జిల్లా ప్రత్యేక బృందాలు స్థానిక పోలీ సులతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్, టౌన్ సిఐలు మొయినుద్దీన్, రవి, ఆయా మండ లాల కు చెందిన ఎస్ఐలు లక్ష్మారెడ్డి, ప్రసాద్ రావు, కృష్ణ గౌడ్, నరేష్ కుమార్ రామానాయుడు, వెంకటరెడ్డి, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలిస్తే.. రాజ్యాంగాన్నే మారుస్తారు

- ప్రజల హక్కులు హరింపబడతాయి
- కాబట్టి ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

**ఎమ్మెల్యే మాణిక్‌రావు**



**నవతెలంగాణ-జహీరాబాద్**

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే రాజ్యాంగాన్నే మారుస్తారని.. తద్వారా ప్రజల హక్కులు హరింపబడతాయని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆరోపించారు. మండలంలోని అల్గోల్, తుంకుంట, బుచ్చినెల్లి గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాజ్యాంగాన్ని మారుస్తానంటున్న బీజేపీకి ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప, అత్మ చైర్మెన్ పెంటా రెడ్డి, మెంబెర్ షైక్ ఫరీద్, మచెందర్, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, విజేందర్ రెడ్డి, వహీద్, యూత్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి,మన్నెన, చిన్న పటేల్,పర్వీజ్ పటేల్,ఇస్మాయిల్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం



**నవతెలంగాణ-జోగిపేట**

జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని గురువారం జోగిపేట 13, 16, 17 వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆదేశానుసారం ఆందోల్ జోగిపేట మున్సిపాల్టీలో ప్రచారం చేపట్టారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
శుక్రవారం | 03 మే 2024 | www.navatelangana.com

## అంత్యక్రియలకు వీవీఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని మల్లన్న బస్తీలో నివసించే రజియా భర్త వాలి బుధవారం మృతి చెందాడు. స్థానికుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ యువత నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి వెంటనే బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వీవీఆర్ ఫౌండేషన్ ద్వారా అంత్యక్రియల నిమిత్తం రూ.5,000 అందజేశారు. మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు మానవత్వంతో ముందుకు వచ్చి రూ .1,500 ఆర్థిక సాయాన్ని అందజేశారు. కష్టకాలంలో తోడుగా నిలిచిన నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మోహిని, పాషా, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## నీలం మధు సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని గడ్డపోతారం గ్రామానికి చెందిన ఎంపీ శివశంకర్ , ఎంపీ అజయ్, ఎంపీ చక్రపాణి, చింటూ బృందం బీజేపీకి రాజీనామా చేసి మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ సమక్షంలో గురువారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. యువ నాయకత్వం నిర్మాణాత్మకమైన పాత్ర పోషించాలని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజల కోసం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం ఎంపీటీసీ బోరేద జనాభాయి,మల్లేశం, ధర్మయ్య, నారబోయిన శ్రీనివాస్, అగ్రారం రాములు, నగేష్, మనిదీప్, సురేష్, సుభాష్,ప్రవీణ్, పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## గీతమ్‌లో బాలల వేసవి శిబిరం

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని హాస్పిటాలిటీ విభాగం 6 నుంచి 12 ఏండ్ల వయస్సు గల పిల్లల కోసం వేసవి శిబిరాన్ని రూపొందించింది. గీతమ్‌లో ఉద్యోగం చేస్తూ, వేసవి సెలవుల కాలంలో పనిచేసే తల్లిదండ్రులకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుని ఏర్పాటు చేస్తున్నారు. సెలవుల్లో బాలలను వినోద భరితంగా ఉంచడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ వేసవి శిబిరంలో క్రీడలు, కళలు, చేతిపనులు, సంగీతం, నృత్యం, పుస్తక పఠనం, చలనచిత్ర ప్రదర్శనతో సహా అనేక రకాల ఇండోర్, అవుట్ డోర్ కార్యకలాపాలను నిర్వహించనున్నారు. పాఠశాల మూసివేత సమయంలో ఉద్యోగులు తరు పిల్లలను చూసుకోవడం సవాలుగా ఉంటుందని గుర్తించిన హాస్పిటాలిటీ విభాగం ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. ఆసక్తి ఉన్న గీతం ఉద్యోగులు, తను పిల్లల పేర్ల నమోదు, ఇతరత్రా సమాచారం కోసం డైరెక్టర్ ఆఫ్ హాస్పిటాలిటీ, గీతం, హైదరాబాద్‌ను సంప్రదించాలని సూచించారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్

నవతెలంగాణ-జహీరాబాద్

న్యాల్‌కల్ మండలంలోని రత్నాపూర్‌లో గురువారం జరిగిన యం.శరణప్ప కుమారుడి వివాహనికి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం హాజరై నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో నాయకులు డి.మాణిక్ ప్రభుగౌడ్, జి.నర్సింలు,బాల్ రాజ్,మాజీ సర్పంచ్‌లు రవి కుమార్, కాశినాథ్, జనార్ధన్, శివకుమార్, హన్మంత్, జార్జ్, గొల్ల రవి పాల్గొన్నారు.

## బొల్లారంలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బొల్లారంలోని జ్యోతినగర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు కొలను బాల్‌రెడ్డికి పెద్ద ఎత్తున హారతలిచ్చి స్వాగ తం పలికారు. బాణాసంచా కాల్చి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారని.. కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెబతా రన్నారు. వెంకట్రామిరెడ్డి భారీ మెజార్టీతో గెలవడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి.లక్ష్మణ్ రెడ్డి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలో పాల్గొన్న తన్వీర్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ కళ్యాణ మండపాల్లో గురువారం జరిగిన వివాహ వేడుకల్లో టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్ తన్వీర్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జహీరాబాద్ లోని పీవీర్ ,హెూతి బి, మొగుడంపల్లిలోని నవాబ్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన వివాహ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుత్బొద్దీన్, శ్రీకాంత్ రెడ్డి, కాశీనాథ్, గోవర్ధన్‌రెడ్డి, నవీద్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ మంజీరా సంగారెడ్డి వార్షికోత్సవం సందర్భంగా నీటి కేంద్రాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

రోటరీ క్లబ్ అఫ్ మంజీరా సంగారెడ్డి 22వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని మునిసిపల్ కార్మికులకు హెల్త్ హైజిన్ కిట్స్, న్యూ బస్టాండ్, పోతిరెడ్డి పల్లి రహదారి పక్కన పూరీఫైడ్ తాగు నీటి కేంద్రాలు ఏర్పాటు చేశారు. సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చవాన్ చేతుల మీదగా రిబ్బన్ కట్ చేసి వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రయాణికులకు ఎంతో ఉపయోగపడే తాగునీటి కేంద్రం రోటరీ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి వారు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ అధ్యక్షులు పూసల లింగాగౌడ్, క్లబ్ అధ్యక్షులు నాగిరెడ్డి,క్లబ్ కార్యదర్శి కిషన్, క్లబ్ సభ్యులు డాక్టర్ రాజు గౌడ్, మిరియాల పాండురంగం, వెంకట్ గౌడ్, చంద్రశేఖర్, చందర్, రమేష్, సీనియర్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆచార్య డిగ్రీ కళాశాలలో నేడు జాబ్ మేళా

నవతెలంగాణ-జహీరాబాద్

టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) ఆధ్వర్యంలో ఆచార్య డిగ్రీ కళాశాలలో నేడు(శుక్రవారం) జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు ఆచార్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతల హరికుమార్, టాస్క్ కోఆర్డినేటర్ నర్సింలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరం డిగ్రీ ఫైనల్ ఇయర్, గతేడాది డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులు అర్హులన్నారు. జాబ్ మేళాకు హాజరు అయ్యే ప్రతి అభ్యర్థి తమ విద్యా అర్హతలతో కూడిన రెస్యూమ్‌ను, ఒక పాస్‌ఫోటో సైజ్ ఫోటోని తీసుకుని ఉదయం 9:30 గంటలలోపు హాజరుకావాలన్నారు. జహీరాబాద్ పట్టణంలోని వివిధ కళాశాల విద్యార్థులు, నిరుద్యోగులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## రాళ్లకత్వలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని రాళ్లకత్వ గ్రామంలో మెదక్ పార్లమెం టు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు మద్దతుగా ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు గురువారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలు, సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే స్థానికంగా గల ఉపాధి హామీ కూలీలతో కాసేపు ముచ్చటించి.. చేయి గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపా ధ్యక్షులు మాదారం కలలు రాజు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్, ఉపా ధ్యక్షులు గంగరాజు, ఎంపీటీసీలు జానా బాయ్, బత్తుల సంతో ష్ మహేష్, మాజీ సర్పంచ్ అశోక్ నాయకులు శ్రీనివాస్, వినోద్,నరేష్, భాస్కర్ పాల్గొన్నారు.

# మండే కాలం..



- దంచి కొడుతున్న ఎండలు.. గాబరా పడుతున్న జనాలు
- ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి
- ఎండ ధాటికి రోడ్లన్నీ నిర్మానుష్యం
- బయటికి రావాలంటే భయపడుతున్న జనం
- జాగ్రత్తలు తీసుకోవాలి : వైద్యులు

నవతెలంగాణ-జిన్నారం

ఎండాకాలం కాస్త మండే కాలంగా మారింది. రోజురోజుకీ దంచి కొడుతున్న ఎండలతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం ఎనిమిది గంటలు దాటిందంటే చాలు భానుడి భగభగలు భయపెడుతున్నాయి. దాంతో ఇంటినుంచి బయటికి రావాలంటే జనం జంకుతున్నారు. ఓవైపు రోజంతా మండే ఎండ.. మరోవైపు రాత్రి సమయంలో తీవ్రమైన ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

గత కొన్ని రోజులుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో 42డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రత నమోదు అవుతున్నది. దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏదైన పనిపడి బయటికి రావాలంటే జనం జంకుతున్నారు. ఉద్యోగస్తులు, కార్మికులు, చిరు వ్యాపారుల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. ఈ ఎండలకు సరైన గిరాకీలేక వ్యాపారం తీవ్రంగా దెబ్బతింటున్నదని వ్యాపారస్తులు వాపోతున్నారు. కేవలం ఉదయం ఒకటి రెండు గంటలు, సాయంత్రం మరో రెండు గంటలు మాత్రమే వ్యాపారాలు సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ప్రయివేటు ఎద్యోగస్తులు కూడా ఎండ తీవ్రతతో నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా ద్విచక్ర వాహనాల పైన ప్రయాణం చేసే వారి పరిస్థితి మరి దారుణంగా మారింది. అలాగే జిన్నారం మండలం లాంటి పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులు అధిక సంఖ్యలో ఉంటారు. గత కొన్ని రోజులుగా భానుడి భగభగలతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులు కూడా వ్యవసాయ పనుల్లో అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చాలా చోట్ల వరి పంట చేతికి వచ్చిందని.. అయితే ఎండలు తీవ్రంగా ఉండడంతో పనులేమీ ముందుకు సాగట్లేదని రైతులు చెబుతున్నారు. ఇంట్లో ఉన్న వాళ్లు కూడా ఉక్కపోతకు తట్టుకోలేక నానా అవస్థలు పడుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధుల పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. ఎండల ధాటికి రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ఒకప్పుడు రద్దీగా ఉండే రోడ్లు.. వాహనాలు లేక వెలవెలబోతున్నాయి. కాగా గతేడాది కంటే ఈయేడు ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నదంటూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



**తప్పక జాగ్రత్తలు పాటించాలి : వైద్యులు**

రోజురోజుకు భానుడి భగభగలు విజృంభిస్తుండడంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు, నిపుణులు సూచిస్తున్నారు. ఎండాకాలం ప్రధానంగా మంచినీటిని ఎక్కువగా తీసుకోవాలంటున్నారు. వడదెబ్బ ప్రమాదం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇంట్లో నుంచి బయటికి రావొద్దని.. ఒకవేళ తప్పనిసరిగా రావాల్సి వస్తే.. ఉదయం లేదా సాయంత్రం మాత్రమే వచ్చి పనులు చేసుకోవాలంటున్నారు. నీటి శాతం అధికంగా ఉండే పండ్లు ఎక్కువగా తీసుకోవాలంటున్నారు. వీలైనంతవరకు ప్రయాణాలు లేకుండా చూసుకోవాలంటున్నారు. శరీరంలో నీటిశాతం తగ్గకుండా జగ్రత్తలు తీసుకోవాలని.. పిల్లలు, వృద్ధులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

# బీజేపీతో కలిస్తే జోడి.. లేకుంటే ఈడి, ఐటీ దాడి

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

నవతెలంగాణ-సంగారెడ్డి

'బీజేపీతో కలిస్తే జోడి.. లేకుంటే ఈడి, ఐటీ దాడి' అంటూ బీజేపీపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆరోపించారు.. తన క్యాంపు కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. రాజకీయ ప్రయోజనాల కోసం ఈడి,(ఐటీ) ఆదాయపు పన్ను శాఖ లాంటి రాజ్యాంగ సంస్థలను కీలుబొమ్మలుగా మార్చుకొని కేంద్రంలోని బీజేపీ చేస్తున్న వికృత రాజకీయ క్రీడ తారస్థాయికి చేరుతున్నాయన్నారు. 76 ఏండ్ల స్వాతంత్ర్య పాలనలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఈడి, ఐటీలను అడ్డు పెట్టుకొని బీజేపీ రాజకీయ ప్రయోజలను పొందుతున్నదన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల వేళ.. బీజేపీ ఐటీని అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేసి లొంగదీసుకునే ప్రయత్నం చేయడం సిగ్గు చేటన్నారు. మెదక్ పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుస్తుండడం.. బీజేపి ఓటమి వైపు వెళ్ళటం ఆ పార్టీకి జీర్ణం కావడం లేదని..



అందుకే మోడీ పర్యటన ముగిసిన మరుసటి రోజే ఐటీ దాడులు మొదలు పెట్టిందన్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని సంగారెడ్డి బీఆర్ఎస్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ లత విజేందర్ రెడ్డిపై బుధవారం ఐటీ అధికారులు దాడులు చేయడమే అందుకు నిదర్శనమన్నారు. ఇది ముమ్మాటికీ బీఆర్ఎస్ నేతలను లొంగదీసుకోవాలనే కక్షసాధింపు చర్య అని ఆరోపించారు. విజేందర్ రెడ్డి సమాజంలో పేరు ఉన్నవాడు కావడంతో పాటు నీతి, నిజాయితీతో గౌరవంగా వ్యాపారం చేసుకునే వ్యక్తి అన్నారు. అలాంటి వ్యక్తిపై ఐటీ అధికారులు దాడులు చేయడం, వారి పట్ల దురుగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఓటమి భయంతోనే బీజేపీ అభ్యర్థి ఫిర్యాదు మేరకు ఈ ఐటీ దాడులు జరిగాయని అనుమానంగా ఉన్నదన్నారు. బీఆర్ఎస్ కీలక నేతలను లొంగదీసుకెందుకు మరిన్ని ఐటీ దాడులు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. బీజేపీతో కలిస్తే జోడి లేకుంటే ఐటీ ఈడి దాడులు అన్నట్టుగా పరిస్థితి ఉన్నదని మండిపడ్డారు. గతంలో కూడా ఎంతోమందిపై బీజేపీ ఈడీ, ఐటీ దాడులు చేయించిందని.. వారి బీజేపీలో చేరగానే సర్ఫ్ ఎక్సల్‌తో కడిగేసినట్టుగా వారిపై కేసులను మాయం చేసిందని ఆరోపించారు. బీజేపీ చేస్తున్న దుర్మార్గాన్ని ప్రజలందరూ గమనిసున్నారన్నారు. ఐటి దాడులతో బీఆర్ఎస్ నేతలను లొంగదీసుకునేందుకు బీజేపి చేస్తున్న కుట్రలు ఫలించవన్నారు. కుట్రలకు పాల్పడుతున్న బిజేపీ ఎంపీ అభ్యర్థికి ప్రజలు ఓటు ద్వారా గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి ఉన్నారు.



## వెంకటరామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

నవతెలంగాణ-సంగారెడ్డి

మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదేశాలతో సంగారెడ్డి పట్టణంలోని 38వ వార్డులో బీఆర్ఎస్ యువత నాయకులు శ్రావణ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయలతో సంగారెడ్డి పట్టణం అభివృద్ధి చెందిందన్నారు. కాబట్టి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో వెంకటరామిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌతమ్, సంతోష్, అన్వేష్ సందీప్ రెడ్డి ,శివ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్వేషాలు రెచ్చగొడుతున్న మోడీని గద్దె దించుదాం

- ఓటర్ల చైతన్య బస్సు యాత్రలో విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి

నవతెలంగాణ-జహీరాబాద్

గత పదేండ్లుగా అభివృద్ధిని విస్మరించి.. కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతున్న మోడీని ఈ ఎన్నికల్లో గద్దెదించాలని జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి పిలుపునిచ్చారు. జహీరాబాద్ పట్టణంలో తెలంగాణ జాగో, టీడీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సాగుతున్న ఓటర్ల చైతన్య బస్సు యాత్రలో భాగంగా.. రెండోరోజైన గురువారం ఉదయం రైల్వేస్టేషన్ వద్ద మార్నింగ్ వాకర్సతో, కూలీల అడ్డపై, బస్టాండ వద్ద కార్నర్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో రూ.12 లక్షల కోట్లను వసూలు చేసి.. రాష్ట్రానికి మాత్రం నిధులు విడుదల చేయలేదన్నారు. రూ.16లక్షల కోట్లను అదానీ, అంబానీలకు దోచిపెట్టారన్నారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్‌లను ఎత్తివేసెందుకు కుట్ర చెస్తున్న మోడీని ఓడించాలన్నారు. ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారి దేవుళ్ళ



పేరుతో ఓట్లను అడగటం సిగ్గు చేటన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలను ఇస్తానని, నల్ల ధనాన్ని స్వాధీనం చేసుకొని పేదలకు పంచుతానన్న మోడీ.. ఇచ్చిన హామీని మరిచారన్నారు. బీసీల జనణన చెపట్టడం లేదన్నారు. ఈ బస్సు యాత్రలో ప్రొఫెసర్‌లు కె.లక్ష్మినారయణ, పద్మజాషా, డీబీఎఫ్ శంకర్, జెవి చలపతిరావు, గోవర్ధన్ రాయ్, జనార్ధన్, పులి కల్పన, నిర్మల, స్వరూప, మాసుద్, సురేష్ అయ్యోబ్ తదితరులు పాల్గొన్నారు.

# సురేష్ షెట్కర్ గెలుపు ఖాయం



నవతెలంగాణ-మనూర్

జహీరాబాద్ లోకసభ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కర్ భారీ మెజార్టీతో గెలబదం ఖాయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన నాగలిగిద్దలో సురేష్ షెట్కర్‌తో కలిసి గురువారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నారాయణఖేడ్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ఇక్కడ ఏ మాత్రం అభివృద్ధి జరగలేదన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటేసి.. సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సంజీవ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అందుకు ప్రతీ కార్యకర్త సైనికుడిలాగా కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో నాయకులు విజయ్‌కుమార్ పాటిల్, రూప్సింగ్ మాణికరావు, పండరినాట్, ఎంపీటీసీ శ్రీకాంత్,మాజీ సర్పంచులు విఠల్ రావు పాటిల్, గుండెరావు, నర్సింగ్‌రావు పాటిల్, నర్సప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేయండి



నవతెలంగాణ-అమీన్‌పూర్

మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. గురువారం ఉదయం అమీన్పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ పరిధిలోని ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న పార్టీ ప్రచార శైలిని అడిగి తెలుసుకున్నారు. బూత్ స్థాయి సమావేశాల ద్వారా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ.. ఉదయం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించాలని కోరారు. గత నాలుగేళ్లలో మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధిని ఓటర్లకు వివరించడంతోపాటు.. అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను వివరించాలని కోరారు. హాజరైన మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మెన్ నరసింహ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు బాల్‌రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ, మంజుల ప్రమోద్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్ , నవనీత జగదీష్, బాయిని బాలమణి బాలరాజ్, కోఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యునుస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నల్ల రవీందర్ రెడ్డి,కాటా రాజు గౌడ్, తువ్వల ప్రభాకర్ రెడ్డి, కొల్లూరు యాదగిరి, దాస్ యాదవ్ సత్యనారాయణ గౌడ్, నల్ల మాధవరెడ్డి, మహేందర్ రెడ్డి, ఆంజనేయులు, చౌటకూరి సురేందర్ రెడ్డి, చౌటకూరి మైపాల్ రెడ్డి, సత్యనారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-పటాన్‌చెరు

పోరాడి సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మెదక్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్ రెడ్డికి మద్దతుగా గురువారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ, చైతన్య నగర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించి, కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ది కాలంలో పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి ప్రతికగా తీర్చిదిద్దడంతో పాటు అవినీతిరహిత పాలన అందించామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు సమస్యలన్నింటికీ పరిష్కారం చూపామన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు వాటి అమలులో మీనమేషాలు లెక్కిస్తూ, ప్రజలను మోసం చేస్తోందని దుయ్య బట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళా విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్‌రెడ్డి, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్‌చెరు జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి,తెల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లలితా సోమిరెడ్డి, ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి సతీమణి ప్రణీతరెడ్డి, మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పార్టీ అధ్యక్షులు అఫ్జల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరికి సామాజిక దృక్పథం ఉండాలి

- కిర్బి హెచ్‌ఆర్ వీపీ రాజమహేందర్, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజయ్య
- చనిపోయిన కిర్బీ కార్మిక కుటుంబాలకు చెక్కులు అందజేత

నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రతీ ఒక్కరూ సామాజిక దృక్పథం కలిగి ఉండాలని కిర్బీ హెచ్‌ఆర్‌విపి రాజ మహేందర్, యూనియన్ అధ్యక్షులు కే రాజయ్య అన్నారు. కిర్బి పరిశ్రమకు చెందిన ఇద్దరు కార్మికులు దశరథ్‌రెడ్డి, హలీంలు కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా.. వారి కుటుంబాలకు గురువారం పరిశ్రమ హెచ్‌ఆర్ వైస్ ప్రెసిడెంట్ రాజమహేందర్, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే రాజయ్య చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సదరు కార్మికులు అనారోగ్యాలతో ఇటీవలే మృతి చెందారని.. కాగా కార్మికులందరూ ఒకరోజు వేతనం, దానికి రెండింతలుగా యజమాన్యం కలిపి మృతుల కుటుంబాలకు



అందజేసినట్టు చెప్పారు. పరిశ్రమలో ఈ పద్ధతి కొనసా గించడం మంచి పరిణామమన్నారు. చనిపోయిన కార్మిక కుటుంబాలను ఆదుకోవడం కోసం ఎంతో ఉపయోగపడు తుందన్నారు. ఈ సందర్భంగా చనిపోయిన కార్మిక కుటుంబ సభ్యులు యజమాన్యం, యూనియన్‌కు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ వి.ఎస్ రాజు, నాయకులు తలారి శ్రీనివాస్, నాగప్రసాద్, రాములు, శ్రీనివాస్, అకౌంటెంట్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## జోగిపేటలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌కు మద్దతుగా ఓటు వేయాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. జోగిపేట పట్టణంలోని ఒకటో వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కౌన్సిలర్లు ఎస్.సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, డాకూరి శంకర్, రంగ సురేష్, చందర్, దుర్గేష్, కోఆప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు డిజి. వెంకటేశం, పట్లోళ్ల ప్రవీణ్, డాకూరి శ్రీనివాస్, చిట్యాల మధు, సతీష్, రాజశేఖర్, సత్యం, లక్ష్మణ్, శ్రీను, నాగరాజు, మల్లేశం, రవి, రాములు, గోహేర్, ఖాజా, అబ్బాస్ అలీ, అక్బర్, చోటుఖాన్, అత్తర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల వినూత్న ప్రచారం



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని చిన్న చింతకుంట, పెద్ద చింతకుంట, రెడ్డిపల్లి, మంతూర్, కాజిపేట్ గ్రామాలలో గురువారం మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మదుకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మదుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. అదేవిధంగా ప్రచారంలో భాగంగా చిన్న చింతకుంట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి ఉపాధి హామీ పనులు చేస్తూ వినూత్న ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, లలిత నర్సింగ్ నాయక్, మల్లేశం, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరామిరెడ్డిని గెలిపించండి



నవతెలంగాణ -చిలిపిచెడ్

కారు గుర్తుకు ఓటేసి చిలిపిచెడ్ మండల ప్రజలు ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం చిలిపిచేడ్ మండల పరిధిలోని రాందాస్ గూడ, సొమ్మక్కపేట, సామలతాండ, శిలాంపల్లి, ఫైజాబాద్, బండపోతుగల్ , అజ్జమరీ ,గంగారం, జగ్గంపేట ,గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మెదక్ ఎంపీ స్థానాన్ని గెలిపించి కెసిఆర్ గిఫ్టుగా ఇవ్వాలని మండల ప్రజలను కోరారు.

## కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మొద్దు



నవతెలంగాణ-నర్సాపూర్

కాంగ్రెస్, బిజెపి పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ అన్నారు. గురువారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు హనుమంతపూర్ గ్రామంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాల్ చైర్మన్ అశోక్ గౌడు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారని అన్నారు. ప్రజలకు మేలు జరగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నల్ల కృష్ణ, విజయ్, మల్లేశం, విక్రమ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు

## ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ఒక వర్గం నాయకులు

### బీఆర్ఎస్‌లో కార్యకర్తల ఆగ్రహం



నవతెలంగాణ-మనోహరాబాద్

ఒక వర్గానికి సమాచారం ఇస్తూ మరో వర్గంగా విభజించి వారికి సమాచారం ఇవ్వడంలేదంటూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి సమాచారం ఇవ్వకపోవడంతో సీనియర్ కార్యకర్తలు నాయకునిపై ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన తూప్రాన్ మండలంలో జరిగింది. వివరాల ప్రకారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డి మద్దతుగా నాయకులు చేపట్టిన ప్రచారం ఇరు వర్గాలుగా విడిపోయి కొట్టుకునే పరిస్థితికి దారితీసింది. పార్టీ నాయకులు వంటేరు ప్రతాప్‌రెడ్డి వర్గంగా చెప్పుకునే సత్యనారాయణగౌడ్ సమాచారం ఇవ్వడంలేదని సీనియర్ కార్యకర్తలు జయరాం, అశోక్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్యనారాయణగౌడ్‌పై దాడికి దిగే పరిస్థితి నెలకొంది. ఇరు వర్గాలుగా విభజనకు కారణం వంటేరు ప్రతాప్‌రెడ్డేనని ఆయన వల్లే పార్టీలో పనిచేసే సీనియర్ కార్యకర్తలకు కానీ నాయకులకు కానీ విలువలేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ అధినేత కేసీఆర్ వర్గం అయిన పార్టీ నాయకులు ప్రచారానికి వస్తే వారికి కనీసం పెట్రోల్, డీజిల్ డబ్బులను కూడా ఇవ్వడంలేదని వంటేరు ప్రతాప్‌రెడ్డి వర్గానికే ఇస్తూ తమను కించపరుస్తున్నట్టు వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను ప్రచారానికి కూడా రావద్దని తమపై దురుసుగా ప్రవర్తిస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వర్గాలుగా కాకుండా ఒక్కటిగా ఉండి పార్టీ అభ్యర్థిని గెలుపే లక్ష్యంగా అందరం కలిసి పనిచేద్దామని మండల పార్టీ అధ్యక్షులు బాబుల్‌రెడ్డి వారిని సముదాయించడంతో గొడవ సద్దుమణిగింది.

## బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు తథ్యం



నవతెలంగాణ-కొల్చారం

మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపు తథ్యమని బీఆర్ఎస్ మండల యువత అధ్యక్షుడు తుంకలపల్లి సంతోష్ రావు అన్నారు. బుధవారం ఆయన నవతెలంగాణ తో మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి బడుగు బలహీన వర్గాలను ముందుకు తీసుకు వచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. అదేవిధంగా వెంకట్రామిరెడ్డి గతంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా, ఎమ్మెల్సీ గా బాధ్యతాయుతంగా పేద ప్రజలకు ఎనలేని సేవలందించిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. అలాగే ఉన్నత విద్యా వంతులైన వెంకట్రామిరెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత రూ.100 కోట్లతో పీవీఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి, నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తానని హామీ ఇవ్వడం చారిత్రాత్మకం అన్నారు. ఏదేమైనా మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

## సిద్దిపేటకు తరలిన నార్సింగి మండల నాయకులు



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రం నుంచి గురువారం సిద్దిపేట లో జరుగుతున్న సీఎం రేవంత్ రెడ్డి సభకు నార్సింగి కాంగ్రెస్ పార్టీ మండల వ్యాప్త నాయకులు భారీ ఎత్తున వెళ్లారు. సభకు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ల ఆదేశాల ప్రకారం మండల పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి ల ఆధ్వర్యంలో పలు గ్రామాల నుండి కార్యకర్తలు వెళ్లారు. లోక్ సభ ఎన్నికల్లో భాగంగా ప్రతి కార్యకర్త సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశం ప్రకారం కష్టపడి, మెదక్ లో పార్టీ అభ్యర్థి నీలం మధు ను భారీ మెజార్టీ తో గెలిపించడానికి కీషి చేస్తామని నేతలు అన్నారు. మెదక్ గడ్డ పై ఈ సారి కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, గెలుపు ఖరారైందని, మెజారిటీ కోసం కృషి చేస్తామని అన్నారు. సిద్దిపేట సభకు వెళ్లిన వారిలో మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు బాచీ స్వామి, బీసీ మండల అధ్యక్షుడు రాజు గౌడ్, అంచనూరి రాజేష్, జాని, మైనారిటీ నాయకుడు ఖుర్షీద్ ఖాన్ తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



నవతెలంగాణ-నిజాంపేట

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కల్లూరు సంజీవ అన్నారు ఆయన ఈ సందర్భంగా నిజాంపేట మండల కేంద్రంలోనీ కొత్త బస్టాప్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని బిజెపి నాయకులు పదేపదే మాట్లాడుతున్నారని మనువాదాన్ని తీసుకొచ్చే ప్రమాదం ఉన్నందున బిజెపిని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను కోరుతున్నామన్నారు. బిజెపి పార్టీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని ప్రజా సంఘాలకు మేధావులకు కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాల మహానాడు మండలాధ్యక్షుడు గోవు యాదగిరి, జిల్లా కార్యదర్శి దుబాసి సంజీవ్, జిల్లా యూత్ అధ్యక్షులు దాడిగా నరేష్, మెదక్ జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షులు తాళ్ల ఆనంద్ కుమార్, నిజాంపేట మండల మాల మహానాడు అధ్యక్షుడు బండారి చంద్రయ్య, మండల ఉపాధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మౌలిక సౌకర్యాల పనులు పరిశీలన



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలంలోని ప్రాథమిక పాఠశాల పొలంపల్లి గ్రామంలో గురువారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ కన్వీనర్ సిద్ధిరాములు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాలను సందర్శించిన మండల రెవెన్యూ అధికారి గియా సున్నీసా బేగం, మండల అభివృద్ధి అధికారి చెన్నారెడ్డి, పాఠశాల సౌకర్యాలు పనుల పరిశీలకులు సత్యనారాయణ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పాఠశాలలో చేయబోయే మౌలిక సౌకర్యాల గురించి చర్చించడం జరిగింది. అందుకు అన్ని తరగతి గదులలో ఫ్యాన్లు లైట్లు ఫిటింగ్ చేయించడం తాగునీటి కొరకు సంపు తీయించి రింగులు వేయించాలని, టాయిలెట్స్ మరమ్మతులు చేయించాలని కిటికీలు తలుపులు అవసరం ఉన్నవాటికి రిపేరింగ్ చేయించాలని తీర్మానం చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు పులిమామిడి శివలక్ష్మి, సభ్యులు గరిగే యాదమ్మ, టప్ప రేణుక, కొండిశేకమ్మ వడ్ల సంధ్య, కొండి అన్నపూర్ణ, గ్రామ కార్యదర్శి సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం..

- కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి

నవతెలంగాణ-మెదక్



పోలింగ్ రోజున స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి అన్నారు. గురువారం కలెక్టరేట్ లో మైక్రో అబ్జర్వర్లకు, సెక్టర్ ఆఫీసర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని ప్రతి అంశాన్ని సునిశితంగా పరిశీలించాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు వారి విధులను అంకితభావంతో నిర్వహిస్తునే పోలింగ్ బృందంతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, అవసరం మేరకు మైక్రో అబర్వర్లు పోలింగ్ టీం కు తగు సూచనలు చేయవచ్చునని తెలిపారు. ఈనెల 13న పోలింగ్ ఉన్నందున మెదక్ జిల్లాలో రెండు నియోజకవర్గాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలకు మైక్రో అబ్జర్వర్లను కేటాయించారు. పోలింగ్ ఆరంభం నుండి ముగిసే వరకు జరిగిన సంఘటనలు అన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ఓటింగ్ తరువాత ఓటరు తాను ఓటు ఎవరికి వేశాననే విషయాన్ని బయటపెట్టకుండా చూడాలని, వారికి కేటాయించిన క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో కనీస వసతులు ఉండేలా చూడాలని తెలిపారు. ఏమైనా సమస్యలు తలెత్తితే ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ అధికారులు మైక్రో అబ్జర్వర్ లు సమర్పించే నివేదికలు అత్యంత కీలకంగా ఉంటాయన్నారు. మాక్ పోలింగ్ పూర్తయిన తర్వాత వాటిని క్లియర్ చేయకుండా ఎన్నిక ప్రక్రియ మొదలు పెట్టకూడదని ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా ఎన్నికలు జరగాలని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరగడానికి పోలింగ్ ఏజెంట్ ల సహకారం అవ సరం అని, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసుకొని సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. అవసరం మేరకు మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కేంద్రంలో రిసెప్షన్ ప్రక్రియలో పూర్తి సమయం కేటాయించేలా సిద్ధంగా ఉండాలని, మైక్రో అబ్జర్వర్ల అవగాహన కోసం రూపొందించిన ప్రశ్నావళిలోని 18 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సిన అవసరం ఉంటుందన్నారు. అన్ని అంశాల పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండడం వల్ల ఎన్నికల ప్రక్రియ సులభతరం అవుతుందన్నారు. సెక్టార్ అధికారుల కు రూట్ మ్యాప్ పై పూర్తి సమాచారం కలిగి ఉండాలన్నారు. అనంతరం.. జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. పోస్టల్ బ్యాలెట్, ఇంటి నుంచి ఓటు వేయడం, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు చోటు లేకుండా చూడాలని, ఎన్నిక ముందు ఎన్నికల అనంతరం మైక్రో అబ్జర్వర్స్ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సెక్టార్ అధికారులు పోలింగ్ పై పూర్తి అవగాహన కల్గి ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షకులు మైక్రో అబ్జర్వర్లకు వారు నిర్వర్తించు విధి, విధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, తూప్రాన్ ఆర్డీఓ మాస్టర్ ట్రైనర్ జయచంద్ర రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి, సెక్టార్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ ఏజెంట్లను నియమించుకోవాలి..

- సాధారణ పరిశీలకులు సమీర్, కలెక్టర్ రాహుల్

నవతెలంగాణ-మెదక్



ఎన్నికలకు సంబంధించిన కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు, వివి ప్యాట్లు మొదటి ర్యాండమైజేషన్ పూర్తి అయిన వాటిని స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరచాలని సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి, జిల్లా ఎన్నిక అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి మాట్లాడుతూ.. జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు 25 శాతం, వివి ఫ్యాట్ లు 40 శాతం అదనంగా ఏర్పాటు చేస్తున్నామ న్నారు. మొదటి ర్యాండమైజేషన్‌లో ప్రత్యేక సాఫ్ట్ వేర్ ద్వారా ఆటోమాటిక్ గా నియోజకవర్గం, పోలింగ్ బూత్ వారీగా ఏఏ యంత్రాలు కేటాయించాలో జనరేట్ చేసిన జాబితాను అందజేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం వారీగా జనరేట్ చేసిన జాబితా ప్రకారం కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు, వివి ఫ్యాట్ లను ఆయా నియోజకవర్గాలకు గట్టి భద్రత మధ్య తరలించి అక్కడ ప్రజాప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరుస్తామన్నారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. రెండవ దఫాలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ జరుగుతుందన్నారు. మూడవ ర్యాండమైజేషన్ లో కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు, వివి ప్యాట్లు ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించుటకు సిద్ధం చేస్తామన్నారు. ఏజెంట్లు ఎన్నికల ప్రక్రియలో, పోలింగ్ సమయంలో ఏమి చేయాలో, తగు శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చిన అసత్య వార్తల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అభ్యంతరకర పోస్టులు ఉండరాదన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



## సిద్దిపేటకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-మనోహరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా సిద్దిపేటలో నిర్వహించిన బారీ బహిరంగ సభకు మనోహరాబాద్ మండలం నుండి బారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు. ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో రంగాయిపల్లి గ్రామంతో పాటు మండలంలోని ఇతర గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బారీ ఎత్తున తరలివెళ్లారు. కార్యక్రమంలో నాయకులు నరేన్‌రెడ్డి, పాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ- నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామం నుండి ముదిరాజ్ సంఘం సభ్యులు 65 మంది, కురుమ సంఘం సభ్యులు 15 మంది హైదరాబాదులోని మాజీ మంత్రి హరీష్ రావు నివాసంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి కంట రెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు.. మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని మెదక్ నియోజకవర్గ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నంద్యాల బాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, కల్వకుంట పిఎసిఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి, నస్కల్ బాల్రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాబు, మాజీ ఎంపిటిసి కిష్ట గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కిరిబిక్కిరి చేస్తున్న డంప్ యార్డ్..

- పట్టణాన్ని కమ్మేస్తున్న ప్రమాదకర పొగ
- ఊపిరాడక ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన
- చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్న అధికారులు

నవతెలంగాణ-మెదక్



అధికారుల అలసత్వం... పాలకుల అసమర్థత ప్రజలకు శాపంగా మారుతుంది. పట్టణానికి ఆనుకొని ఉన్న డంప్ యార్డ్ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. చీకటి పడితే చాలు డంప్ యార్డ్ నుంచి వెలువడే ప్రమాదకరమైన పొగ పట్టణ వాసులను ఊపిరాడనీయడం లేదు. దీంతో అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే నిత్యం ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్న మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల చర్యలు మాత్రం శూన్యం అని ప్రజలు మండిపడుతున్నారు. బుధవారం రాత్రి మెదక్ పట్టణాన్ని డంప్ యార్డ్ పొగ కమ్మేయడంతో పట్టణ ప్రజలు తీవ్ర అవస్థలు పడాల్సి వచ్చింది. మెదక్ మున్సిపల్ పరిధిలోని డంప్ యార్డ్ పట్టణానికి అనుకొని ఉంది. అయితే డంపింగ్ యార్డ్‌లో తరచు మంటలు చెలరేగుతుండటంతో అందులో నుంచి వెలువడే పొగ పరిసర ప్రాంతాలను కమ్మేస్తోంది. పట్టణంలోని ఇందిరా కాలనీ, మిలిటరీ కాలనీ, లక్ష్మీవర్దయ్య కాలనీ, జంబికుంట, హౌసింగ్ బోర్డు తదితర ప్రాంతాల్లో పొగ పేరుకుపోతుంది. డంప్ యార్డ్ వ్యర్థాల నుంచి వచ్చే ప్రమాదకరమైన పొగ ఇళ్లల్లోకి ప్రవేశిస్తుండటంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ప్రమాదకరమైన పొగను పీల్చుకోలేక పిల్లలు, వృద్ధులు, యువత తీవ్ర అవస్థలు పడాల్సి వస్తుంది. పొగను పీల్చుకోవడం వల్ల శ్వాస కు సంబంధించిన అనారోగ్య సమ స్యలు వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డంప్ యార్డు విష యంలో సమీప కాలనీ వాస లు పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదనే విమ ర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా కలెకర్ స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరు తునారు.లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# నీటి కోసం కో(తి)టి తిప్పలు

- తినడానికి తిండి, నీరు దొరక్క ఆకలితో అలమటిస్తున్న వానరాలు
- రోజురోజుకు భగ్గుమంటున్న ఉష్ణోగ్రతలు
- కొల్చారం తహశీల్దార్ కార్యాలయం ముందు నీటి గుంతలో దాహార్తిని తీర్చుకుంటున్న వానరాలు

నవతెలంగాణ-కొల్చారం



ఏ చెట్టు ఎక్కినా పండ్లు కనిపించవు.. ఎక్కడ వెతికినా దాహం తీర్చుకునేలా నీటి జాడ ఉండదు.. ఆకలితో అలమటిస్తున్న వానరాలు.. నిత్యం వివిధ రకాల పనుల నిమిత్తం కొల్చారం తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే కొందరు కోతుల దీనస్థితిని చూసి అయ్యో పాపం అంటున్నారు. గురువారం తహశీల్దార్ కార్యాలయం వైపు వెళ్లగా నీటి మడుగులో దాహార్తిని తీర్చుకుంటున్న కోతుల దృశ్యం "నవతెలంగాణ" కెమెరాకు చిక్కింది. రోజు రోజుకు ఎండలు ముదురుతున్నాయి. వాతావరణం భగ్గుమంటోంది. మూగజీవాలు దాహార్తితో అలమటిస్తున్నాయి. నీటి మడుగులు కనిపిస్తే చాలు పరుగులు తీస్తున్నాయి. రోజురోజుకు కోతులకు దాహార్తి సమస్య జటిలంగా మారుతోంది. ఫారెస్ట్ కు ఆనుకుని ఉన్న కొల్చారం తహశీల్దార్ కార్యాలయ పరిసరాల్లో వాటికి దాహార్తిని తీర్చే వనరులు మచ్చుకైనా కనిపించవు. గతమెంతో ఘనకీర్తి అన్నట్లు పూర్వీకులు మూగజీవుల దాహార్తిని తీర్చే వనరుల పోషణపై ప్రత్యేక దృష్టి పెట్టేవారు. మూగజీవుల కోసం ప్రత్యేక నీటితొట్లు ఏర్పాటు చేస్తే బాగుండేదని కొందరు భావిస్తున్నారు. అభయారణ్యంలో ఉండాల్సిన వానరాలు గ్రామాల్లోకి ప్రవేశించడానికి గల కారణాలు అడవుల్లో నీరు, తిండి దొరక్కపోవడమే అని చెప్పుకోవచ్చు. అడవుల సంరక్షణ ఎంత ముఖ్యమో అడవి జంతువులు, పక్షులు అంతే ముఖ్యంగా భావించాల్సిన అవసరం ఉంది. అడవుల సంరక్షణ కోసం ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నప్పటికీ అడవిలోని జంతువులకు, పక్షులకు సంరక్షణ చర్యలు లేకుండా పోయాయి. అడవిలో నీటి గుంతలు నిర్మించి నీటిని సరఫరా చేయాలని పలువురు కోరుతున్నారు. అలాగే కొండచుట్టూ ఉన్న వృక్షాలన్నీ మాయమయ్యాయి. చుట్టూ కిలోమీటర్ల మేర స్థలాలు చదును చేయడంతో పచ్చదనం కనుమరుగైంది. పక్షులు, కోతులు ఆశ్రయం పొందడం గగనంగా మారుతో ంది. పగలంతా నీరు, తిండి కోసం.. రాత్రయితే నిద్రకు స్థలాన్ని వెతుక్కుంటున్నాయి. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికా రులు వన్యప్రాణుల సంరక్షణ కోసం అడవిలో నీటి తొట్లు ఏర్పాటు చేసి వాటి దాహార్తిని తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

## ముగ్గురు నలుగురు వెళితే పార్టీ మారితే ఖాళీ అవుతుందా?



నవతెలంగాణ-నార్సింగి

ముగ్గురు నలుగురు వెళ్తే మండలం లో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందా? అని నార్సింగి బిఆర్ ఎస్ నాయకుడు మాజీ వార్డు సభ్యుడు ప్రశ్నించారు. మండల కేంద్రంలో స్థానిక మైనారిటీ నాయకుడు ఎండీ ఫరీద్, నర్సంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు లాలం, గణేష్ ల తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. స్థానిక, మండల నాయకులపై జడ్పిటిసి, ఎంపీపీ, మండల అధ్యక్షుడు పై దుష్ప్రచారం చేస్తే తీవ్ర పరిణామం ఉంటుందని హెచ్చరించారు. కొంత మంది అవకాశవాదులు పార్టీ మారి, తమ ఉనికిని కాపాడు కోవడానికి బురద చల్లుతున్నారన్నారు. కండువాలు మార్చడం కాదు, చేతనైతే ప్రజల సమస్యలను తీర్చాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్లిన వీరికి గుర్తింపు లేదు కాబట్టే తమ ఉనికిని కాపాడుకోవడానికి విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి లక్ష మెజార్టీతో గెలుస్తున్న విషయం తెలిసి, ఆ గెలుపును చూడలేక ఓర్వలేక నాయకులపై బురద జల్లుతున్నారని అన్నారు.



## బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-నిజాంపేట

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మెదక్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాం రెడ్డికి మద్దతుగా మండల కేంద్రంలో బిఆర్ ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. గాంధీ విగ్రహం వద్ద కిరాణా షాపు చెరివిరాల వెంకటయ్యకు కరపత్రం అందజేస్తూ కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ పున్న వెంకటస్వామి మాటాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు వెంకట్రాంరెడ్డిని గెలిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి సభ్యులు కొమ్మాట చంద్రయ్య, బండారు తిరుమలి, కొవ్వాట రామస్వామి, సిద్దరాములు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌తోనే సంక్షేమం

నవతెలంగాణ-మనోహరాబాద్

బీఆర్ఎస్ పార్టీ అధికారంలోనే పేద ప్రజలకు సంక్షేమం జరిగిందని కాంగ్రెస్ పాలనలో కనీస సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని బారీ మెజారిటీతో గెలిపిస్తేనే మరింత సంక్షేమం జరుగుతుందని తూప్రాన్ మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి, నాయకులు సత్యనారాయణగౌడ్ అన్నారు.తూప్రాన్ మండలంలోని దాతర్‌పల్లి, గుండ్రెడ్డిపల్లి గ్రామాలలో ఉపాది హామీ కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే సంక్షేమ జరుగుతుందన్నారు. నాయకులు రాజిరెడ్డి, సంతోష్‌రెడ్డి, శేరి నర్సింహరెడ్డి, కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, జయరాం, అశోక్, అహమద్, హరీష్‌గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 5 లోపు అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను పూర్తి చేయాలి



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

మెదక్ జిల్లాలో అమ్మ ఆదర్శ ప్రభుత్వ పాఠశాలలో జూన్ 5వ తేదీ లోపు అన్ని పనులను వెంటనే పూర్తి చేయాలని మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. గురువారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని పెద్ద శంకరంపేట బాలుర ఉన్నత పాఠశాల. మూసాపేట తదితర పాఠశాలను పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 562 పాఠశాలలు అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఎంపిక అయ్యాయని ఈ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పన కోసం 20 కోట్ల 62 లక్షల రూపాయలు మంజూరు చేయ డం జరిగిందని వివరించారు. జిల్లా కలెక్టర్ నిధులనుండి డబ్బులను విడుదల చేయడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో తాగునీరు మైనర్ రిపైర్స్.. నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. వీటితోపాటు విద్యుత్, బాలికల మరుగుదొడ్ల తదితర పనులను నాణ్యమైన వంతంగా చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను గ్రామస్తులే కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం విట్టల్ విజయ్ కుమార్ రామచంద్ర చారి ఎం ఐ ఎస్ సి సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు

- జిల్లా అడిషనల్ కలెక్టర్, దుబ్బాక ఏఆర్ఓ గరిమా అగర్వాల్



**నవతెలంగాణ-మిరు దొడ్డి**

పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్, దుబ్బాక ఏఆర్ఓ గరిమా అగర్వాల్ బూత్ లెవెల్ అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని అందె గ్రామంలో పోలింగ్ బూత్ కేంద్రాలను పరిశీలించారు. హెూం ఓటింగ్ ప్రక్రియ సరళిని ఆమె పరిశీలించారు. పోలింగ్ బూత్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఆమె వెంట మిరుదొడ్డి డిప్యూటీ తాసిల్దార్ వీరేష్, ఆర్ ఐ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల ఉమామహేశ్వర కళ్యాణంలో ప్రజా ప్రతినిధులు



**నవతెలంగాణ-గజ్వేల్**

గజ్వేల్ పట్టణంలో ప్రముఖ దేవాలయం సీతారాముల ఉమామహేశ్వర కళ్యాణోత్సవ కార్యక్రమంలో గురువారం స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రాధాకృష్ణశర్మ, లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, నరసింహారావు, నేతి చిన్న శ్రీనివాస్, కౌన్సిలర్ చందు, నరేష్ బాబు, రామకోటి రామరాజు, బాల్ కుమార్, వినయ్‌రెడ్డి, బాకీ స్వామి, డాక్టర్ మల్లయ్య రమేష్ గౌడ్, మామిడి రాములు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో ప్రచారంలో ముందున్న బీఆర్ఎస్

- చేరికలు, రోడ్‌షోలలపైనే దృష్టి పెట్టిన కాంగ్రెస్
- అడపాదడపగా బీజేపీ ప్రచారం

**నవతెలంగాణ-గజ్వేల్**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్య వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఆ పార్టీ నాయకులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకన్నా ప్రచారంలో ముందున్నారు. ఈ నియోజకవర్గంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రత్యేక దృష్టి పెట్టారు. వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఆ పార్టీ నాయకులకు మండలాల వారీగా ప్రచార బాధ్యతలు అప్పగించారు. దాని ప్రకారం వారంతా ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి మున్సిపల్‌లోని అన్ని వార్డుల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. మున్సిపల్ పరిధిలో అన్ని సామాజిక వర్గాలను కలుపుకుంటూ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్, వార్డుల కౌన్సిల్ సభ్యులు వారివారి వార్డుల్లో ప్రచారం హెూరెత్తిస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేస్తున్నారు. ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ఇప్పటికే 9 మండలాల్లో ప్రచారాన్ని బాధ్యతలు తీసుకొని గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహిస్తున్నారు. గజ్వేల్ మండలంలో 25 గ్రామ పంచాయతీలతో పాటు మధిర గ్రామాల్లో గజ్వేల్ మార్కెట్ మాజీ చైర్మన్ మాదాస శ్రీనివాస్‌తో పాటు మండల రైతు సమన్వయ సమితి సభ్యులు మద్దూర్ శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి మల్లేశం మండల పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచులు ప్రచారం జోరును పెంచారు. ఈనెల 10 వరకు మండలంలో మూడో విడత ప్రచారాన్ని సైతం ముగుస్తుంది. ఎండలు దృష్టిలో పెట్టుకొని స్థానిక నాయకులు ఉదయం 6 గంటల నుండి 9:30 వరకు, తిరిగి సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు షెడ్యూల్ ఏర్పాటు చేసుకొని ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రచారంతో పాటు చేరికలపై ప్రధానంగా దృష్టి పెట్టింది. ప్రచారానికి ఇంకా 10 రోజులు మాత్రమే ఉండటంతో కాంగ్రెస్ పార్టీ గ్రామాల్లో ఎక్కువగా ప్రచారానికి వెళ్లడం లేదు. రోడ్డుషోలు చేపట్టారు. ఇటీవల జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ కొన్ని ప్రాంతాల్లో రోడ్‌షో చేశారు.బీజేపీ పార్టీ కేవలం క్షేత్రస్థాయి కార్యకర్తలతోనే ప్రచారం



నిర్వహిస్తుంది. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో తోపాటు నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో వరుసగా చేరుతున్నారు. ఓ పక్క బీఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహిస్తుండగా మరోపక్క కార్యకర్తలు జారుకుంటున్నారు. అయినా ఆ పార్టీ నాయకులు ప్రచారాలు మాత్రం ఎక్కడ ఆపడం లేదు. పార్లమెంటు అభ్యర్థులు వెంకట్రామ్ రెడ్డి, నీలం మధు, రఘునందన్ రావు గజ్వేల్ పట్టణంలో నియోజకవర్గంలో అక్కడక్కడ ప్రచారం నిర్వహించారు. ఎవరు పార్టీ వారు మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడుగుతున్నారు.

## అలయన్స్ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ



**నవతెలంగాణ-సిద్దిపేట**

అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో రెండు చోట్ల మజ్జిగ వితరణ చేస్తున్నట్లు జిల్లా గవర్నర్ బాలచంద్రం తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ పట్టణంలో భారత్ నగర్ రమేష్ విగ్రహం దగ్గర స్ఫూర్తి క్లబ్ గౌరవాధ్యక్షులు కొండూరు వెంకటేశం ఆధ్వర్యంలో, అలయన్స్ జిల్లా పిఆర్ఓ, మాతృశ్రీ సభ్యురాలు ఆడారు సుజాత ఆధ్వర్యంలో శుభోదయ స్కూల్ ఆవరణలో మజ్జిగను పట్టణ ప్రజలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కొండూరు వెంకటేశం, కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మ రాములు, వైకుంఠం, జిల్లా రమేష్, అనురాధ, శ్రీకాంత్, సత్యానారాయణ, రాజేశం, నేతి వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి



**నవతెలంగాణ-బెజ్జంకి**

కరీంనగర్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌ను గెలిపించాలని మండల పరిధిలోని చీలాపూర్ గ్రామంలో గ్రామాధ్యక్షుడు పంతం శ్రీనివాస్, అధ్వర్యంలో కరపత్రాలతో ఇంటింటా, కొనుగోలు కేంద్రం వద్ద నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ ఉప సర్పంచ్ బండిపెల్లి సంపత్, యూత్ అధ్యక్షులు చిలుక రాజు, సీనియర్ నాయకులు పవ్వాడి శేఖర్, రాదారం రవి, రావుల రాజు బండిపెల్లి శ్రీను, ఇప్పనపల్లి సందీప్, రాయమల్లు బాలయ్య, రమేష్, సంతోష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు



**నవతెలంగాణ-మిరుదొడ్డి**

అన్ని వర్గాల ప్రజల సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కాంగ్రెస్ పార్టీలో నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి మండలం అంది గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు ఎంతగానో లబ్ధి చేకూరిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పది సంవత్సరాల బీజేపీ పాలనలో రాష్ట్ర ప్రజలకు చేరిన లబ్ధి ఏమీ లేదని ఆరోపించారు. కాంగ్రెస్ బీజేపీ పార్టీ నాయకుల మాటలను ఓటర్లు నమ్మవద్దని, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తుమ్మల బాలరాజు మల్లేశం గౌడ్, బైరయ్య, రాజ మహేందర్‌రెడ్డి, సత్యనారాయణ, సుధీర్, సుకురి లింగం, లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ లో భారీ మెజారిటీ తీసుకొస్తాం

- మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి



**నవతెలంగాణ-గజ్వేల్**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి భారీ మెజార్టీ తీసుకొస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్ అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని, 16,3 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిన విషయంలో వెంకటరామిరెడ్డి పాత్ర గొప్పదన్నారు. మున్సిపల్ పరిధిలో అన్ని వార్డులో మిగతా పార్టీల కన్నా మెజార్టీ తీసుకొస్తామని వారు చెప్పారు. కేసీఆర్ చేసిన అభివృద్ధిని మహిళలు గుర్తు చేస్తున్నారని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, మరకంటి వరలక్ష్మి కనకయ్య, వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ



**నవతెలంగాణ-గజ్వేల్**

గజ్వేల్‌లో అంగడిపేట్ హనుమాన్ దేవాలయం వద్ద గురువారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్య, శేఖర్ కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నామని, అందులో భాగంగా వాసవి క్లబ్ సభ్యుడు నితీష్ జన్మదినం సందర్భంగా అంబలి పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సిద్ది బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, కైలాస ప్రభాకర్, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ గుడాల రాధాకష్ణ, రవీందర్, కైలాస ప్రశాంత్, ఉమేష్, సిరిపురం సత్యనారాయణ, బుస్సా శ్రీనివాస్ రాణి, బుస్సా నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణానికి గోటి తలంబ్రాలు, భద్రాచల ముత్యాల తలంబ్రాలు



**నవతెలంగాణ-గజ్వేల్**

గజ్వేల్ రామాలయంలో జరిగే సీతారాముల, పార్వతి పరమేశ్వరుల కళ్యాణం కోసం గోటి తలంబ్రాలు భద్రాచల ముత్యాల తలంబ్రాలను శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామరాజు దంపతులు ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, దేవాలయ ప్రధానర్చకులు అయిన బీటుకూరి శ్రీనివాసాచార్యులు, మటం శివకుమార్, చాడ నందబాల శర్మలకు రామాలయంలో అందజేశారు. సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ రామభక్తి ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు.

## ఉచిత కరాటే శిక్షణ కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి

- సిద్దిపేట జిల్లా కరాటే అధ్యక్షుడు రాచకొండ అంజనేయులు



**నవతెలంగాణ-జగదేవపూర్**

యువజన క్రీడా సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వేసవి కరాటే శిక్షణ శిబిరం ప్రారంభించారు. గురువారం సిద్దిపేట జిల్లా కరాటే అధ్యక్షుడు రాచకొండ అంజనేయులు మాట్లాడుతూ జగదేవపూర్ మండల కేంద్రంలోని బీఎస్ ఎన్ఎల్ ప్రాంగణంలో యూత్ మరియు స్పోర్ట్స్ ఆధ్వర్యంలో వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కరాటే శిక్షణ మే 2 నుండి మే 31 వరకు ప్రతిరోజు ఉదయం 6 నుండి 8 గంటల వరకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఈ శిబిరంలో 14 సంవత్సరాలలోపు బాల, బాలికలు పాల్గొనవచ్చున్నారు.

## ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి



**నవతెలంగాణ-జగదేవపూర్**

జగదేవపూర్ మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా కొనసాగుతున్న పనులను, గురువారం డిఆర్డీఓ జయదేవ్ పరిశీలించారు. కూలీలకు పని దగ్గర ఏర్పాటు చేసిన అవసరాలను పరిశీలించారు. మరియు ఎండ తీవ్రంగా ఉన్నందున తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అలాగే జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఉపాధి పనికి పనులను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యాదగిరి, ఎంపిఓ శ్రీనివాస్‌వర్మ, సెక్రటరీ వేణు, ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి, సీఏ అనురాధ సీసీ, ఉపాధిహామీ కూలీలు తదితరులు ఉన్నారు.

## బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు రోడ్ షో



**నవతెలంగాణ - కొండపాక**

కుకునూర్ పల్లి మండల పరిధిలోని కుకునూర్ పల్లి చిన్నకిష్టపూర్ ,బొబ్బయిపల్లి గ్రామాలలో గురువారం బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ బిఆర్ఎస్ కలబొల్లి మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని ప్రజలను కోరారు.

## గజ్వేల్‌లో ఎమ్మెల్సీ యాదవరెడ్డి ఇంటింటి ప్రచారం

- గత సంక్షేమ పథకాలే వెంకట్రామ్‌రెడ్డిని గెలిపిస్తాయి



**నవతెలంగాణ-గజ్వేల్**

గత కేసీఆర్ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపిస్తాయని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని కార్యకర్తలతో కౌన్సిలర్ గోపాల్‌రెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గజ్వేల్ నియోజకవర్గంతో పాటు గజ్వేల్ మున్సిపాలిటీని కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని 70 సంవత్సరాలు అభివద్ధి ముందుకు పోయిందని ఇది ప్రజలకు వివరిస్తున్నామన్నారు. తాము చెప్పక ముందే మున్సిపల్‌లో ప్రజలు కేసీఆర్‌ను జ్ఞాపకం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆర్ గ్యారంటీలు కేవలం బస్సు ప్రయాణానికి పరిమితమైందని మహిళల నుండి ప్రతిస్పందన వస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ప్రజలకు గుర్తుకొస్తున్నాయని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేది లేదని మహిళలే చేసి చెబుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, మహిళా నాయకురాలు ఉమాదేవి, నాయకులు శ్రీనివాస్. నవాజ్ మీరా, నిమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను మించిన అబద్ధాలకోరు రేవంత్

- మెదక్ పార్లమెంటు అభ్యర్థి రఘునందన్ రావు




**నవతెలంగాణ-గజ్వేల్**

అబద్ధాలు నేర్చుకోవడానికి కేసీఆర్‌కు 10 సంవత్సరాలు పట్టింది కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నాలుగు నెలలే పట్టిందని, మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. గురువారం గజ్వేల్ మండలం రిమ్మనగూడ, గజ్వేల్ పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ మించిన అబద్ధాలకోరు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగం మారుస్తామని విష ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. ఆరు గ్యారంటీలు చెప్పి ఇంతవరకు కూడా ఒక గ్యారంటీ పూర్తిగా నెరవేర్చలేదన్నారు. సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోహన్ రెడ్డి, జస్వంత్ రెడ్డి, మండల పార్టీ నాయకులు బండారు మహేష్, అశోక్ గౌడ్, ఉప్పల మధు, ఎల్లురామిరెడ్డి, పేర్ల శ్రీనివాస్, రాములు, వెంకట్ రెడ్డి, టేకులపల్లి రామ్ రెడ్డి, మనోహర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు తొలి గురువులు

- సామాజిక సమరస వేదిక రాష్ట్ర సారధి అప్పాల ప్రసాద్



**నవతెలంగాణ-సిద్దిపేట**

తల్లిదండ్రులు తొలి గురువులని, వారిని గౌరవించాలని సామాజిక సమరస వేదిక రాష్ట్ర సారధి అప్పాల ప్రసాద్ అన్నారు. సిద్దిపేట వ్యాస మహర్షి యోగా సొసైటీ ఆధ్వర్యంలో గురువారం చంద్రమౌళి గార్డెన్‌లో తల్లిదండ్రుల పాద పూజోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వేదమంత్రోచ్చారణల మధ్య తమ బిడ్డలు పాదాలకు పూజలు చేసి ఆశీర్వాదాలు తీసుకోవడం తల్లిదండ్రులను పులకింపజేసింది. బాల సంస్కార్ వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా సనాతన సంస్కృతిని ప్రతిష్టించే క్రమంలో మహెూత్సవాన్ని నిర్వహించారు. పిల్లలు తల్లిదండ్రుల పాదాలను కడిగి పూజలు నిర్వహించి పాదాబివందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. గురువు, తల్లిదండ్రులు, ఆధ్యాత్మిక దైవ భక్తి వర్ధిల్లాలని సూచించారు. సొసైటీ చైర్మన్ డాక్టర్ అరవింద్ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్ సీనియర్ జర్నలిస్ట్ కే అంజయ్య, యోగా శిక్షకులు తోట సతీష్, సంధ్య మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలకు ఉత్తమ సంస్కారాన్ని అందించడంతోపాటు, వివిధ అంశాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో శిబిరం విజయవంతంగా నడుస్తుందని చెప్పారు. దాదాపు 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బసవ రాజ్ కుమార్, కూరెళ్ళ రవి, అనిల్, యాదగిరి, విజయలక్ష్మి, పల్లె సురేష్, సాయి తేజ, మనీషా సింధూరి, పూజ, సంతోష్ పాల్గొన్నారు.

## వెంకట్రామరెడ్డి ఘన విజయం ఖాయం



- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

**నవతెలంగాణ-తొగుట**

ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి. వెంకట్రామరెడ్డి ఘన విజయం సాధిం చడం ఖాయమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చందాపూర్, పెద్ద మసాన్ పల్లి లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు, తాగు, సాగు నీటి గోస మొదలైందన్నారు. బీజేపీ తెలంగాణ కు చేసిందేమీ లేదన్నారు. అంతకుముందు పెద్ద మసాన్ పల్లి ఎల్లమ్మ దేవాలయంలో, చందాపూర్ గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బెజ గామ సుభాష్ గౌడ్, బోయిని శ్రీనివాస్ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, బీఆర్ఎస్ నాయ కులు కనుక గౌడ్, మహిపాల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, పాల్గొన్నారు.

## నమ్మిన వాళ్లే నట్టేట ముంచారు

- కోట్లు విలువ చేసే ఆస్తుల్ని కాజేశారు
- ఎన్ఆర్ఐ బాధితుడు ఆసిలి కృష్ణ



**నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి**

అమెరికాలో ఉద్యోగం చేసి సంపాదించి నెల నెల పంపిన డబ్బులతో కొనుగోలు చేసిన కోట్లు విలువ చేసే స్థిరాస్తుల్ని తనకు తెల్వకుండా విక్రయించి నమ్మిన వాళ్లే నట్టేట ముంచారంటూ ఎన్ఆర్ఐ బాధితుడు ఆసిలి కృష్ణ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సిద్దిపేట జిల్లా దుద్దెడలో ఎకరం వ్యవసాయ భూమి, జప్తినాచారంలో ఐదెకరాలు, సిద్దిపేట నేషనల్ హైవే పక్కన 600 గజాల స్థలాన్ని తాను పంపిన డబ్బులతో తండ్రి ఆసిలి పాపయ్య పేరు మీద కొన్నామని తెలిపారు. తనకు ఇద్దరు తమ్ముళ్లు, ఒక చెల్లెలు ఉన్నారన్నారు. అమెరికాలో తాను చదివిన యూనివర్సిటీలోనే రెండో తమ్ముడు శశాంక్, చెల్లి జ్యోత్స్నను కూడా చదివించానని పేర్కొన్నారు. ముందు నడిచి వాళ్లకు పెళ్లిళ్లు కూడా చేశానన్నారు. చిన్న తమ్ముడు ఉద్యోగ రిత్యా బెంగుళూరులో ఉంటున్నాడన్నారు. తాను అమెరికాలో కష్టపడి సంపాదించిన డబ్బులతో భూముల్ని కొనుగోలు చేసి తన తండ్రి మీద నమ్మకంతో ఆయన పేరుతోనే రిజిస్ట్రేషన్ చేయించానని పేర్కొన్నారు. అప్పట్లో తక్కువ ధరకు భూముల్ని కొనుగోలు చేయగా ప్రస్తుతం వాటి ధరలు కోట్లకు పెరిగిందన్నారు. ధరలు పెరగగానే ఆశపుట్టిన తండ్రి కొందరు మధ్యవర్తుల్ని కలుపుకుని తనకు తెల్వకుండా ఆస్తుల్ని అమ్ముకుని తనను మోసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఇండియాకు వచ్చే అవకాశం లేదని బావించి తనకు తెల్వకుండానే తండ్రి తన పేరిట ఉన్న భూముల్ని తమ్ముడు శశాంక్ పేరిట గిఫ్ట్ కింద మార్పిడి చేశాడన్నారు. అదేమిటని ప్రశ్నించితే సమాధానం దాట వేశారన్నారు. తమ్ముడికి గిఫ్ట్ కింద రిజిస్ట్రేషన్ చేసిన భూముల్ని అమ్మడం వీలుకాదని గమనించిన తండ్రి తిరిగి తన పేరిట పట్టా చేసుకుని మధ్యవర్తుల ద్వారా భూముల్ని అమ్ముకున్నాడన్నారు. స్థిరాస్తులు అమ్మగా వచ్చిన రూ.6 కోట్ల రూపాయల్ని మా తండ్రి హవాలా ద్వారా తన తమ్ముడు, చెల్లెలుకు పంపించాడని తెలిపా రు. కష్టపడి సంపాదించిన ఆస్తుల్ని తనకు తెల్వకుండా అమ్ముకుని సొమ్ము చేసుకున్న తల్లిదండ్రులు, తమ్ముడు, చెల్లెలు, ఇతరులపై సిద్దిపేట టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టినట్లు పేర్కొన్నారు. వారిపై 420, 406, 463, 467ఆర్/డబ్ల్యు 34 ఐపీసీ 156(3) కింద ఎఫ్ఐఆర్ కూడా నమోదైందన్నారు. తన ఆస్తుల విషయంతో తన ప్రమేయం లేకుండా అక్రమంగా భూముల్ని అమ్మిన, అమ్మకాల్ని ప్రోత్సహించిన బ్రోకర్లపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరారు. తమ్ముడు శశాంక్, చెల్లి జ్యోత్స్నల పాస్ పోర్టులు రద్దు చేయాలన్నారు.

## కాంగ్రెస్ బీజేపీలకు గుణపాఠం తప్పదు

- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



**నవతెలంగాణ-గజ్వేల్**

మెదక్ లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా గజ్వేల్ మండలం బంగ్లా వెంకటపూర్ గురువారం గ్రామంలో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. జడ్పీటిసి పంగ మల్లేశం కలిసి పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన తెలంగాణను పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ వికాసం వైపు మళ్లించారని అన్నారు. గ్రామీణ ఆర్థిక పరిపుష్టికి కేసీఆర్ కష్టపడ్డంతగా దేశంలో ఎవరూ కష్టపడలేదన్నారు. ప్రజలకు మంచి చేసే అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ అక్కస్సుతో రద్దు చేస్తూనే గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించిన అనేక పనులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ జన్ ధన్ ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తానని మోసం చేశారని అంబానీ, ఆదానీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా మోడీ ఉన్నారని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అబద్దాల కేడి అని ఆయన మాటలు కోటలు దాటేల ఉంటాయని తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ దిక్కుదివాణం లేని పార్టీ అని అన్నారు. బీఆర్ఎస్ అంటే ప్రజల కోసం పనిచేసే ఒక విజన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ సమితి సభ్యులు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, మద్ది రాజిరెడ్డి, రఘుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, బొల్లారం ఎల్లయ్య, గొడుగు స్వామి, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ డైరెక్టర్లు కె. నర్సింలు, సత్తిరెడ్డి, బాస్కర్, మాజీ సర్పంచ్లు బాపిరెడ్డి, బురాన్ బలమని, కొమురయ్య, కొలిచెల్మ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రవీందర్ గౌడ్, నాయకులు సాజిద్, బైరం శివకుమార్, పంగ మోహన్ బాబు, మనోహర్, వెంకట్ యాదవ్, పొట్ట యాదగిరి సింగర్ ఎల్లం మస్కురి కిష్టయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మనువాద సిద్ధాంతాన్ని తీసుకొచ్చేందుకు కుట్ర



- కాంగ్రెస్ గెలుపు కోసం గిరిజనులు ఏకం కావాలి
- ప్రొఫెసర్ వీరన్న నాయక్

**నవతెలంగాణ -హుస్నాబాద్ రూరల్**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తొలగించి, మనువాద సిద్ధాంతాన్ని దేశంలో అమల్లోకి తీసుకురావడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ప్రొఫెసర్ వీరన్న నాయక్ ఆరోపించారు. గురువారం హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గిరిజన నాయకులతో కలిసి ప్రొఫెసర్ వీరన్న నాయక్ మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను తొలగించేందుకు ఆర్ఎస్ఎస్‌తో కలిసి కుటిల ప్రయత్నాలు చేస్తోందని అన్నారు .గిరిజనులందరూ ఏకతాటిపైకి వచ్చే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గిరిజన మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ గుగులోతు వీరన్న నాయక్, లావుడియా బిఖ్యా నాయక్, రాంబాబు నాయక్, తిరుపతి , రమేష్, భూక్య మోహన్ నాయక్, కారంపోతు రవి, లావుడియా జవహర్లాల్, లావుడియా కైలు, గుగులోతు రాజు పాల్గొన్నారు.

## దామరకుంటలో బిజెపి కార్నర్ మీటింగ్



**నవతెలంగాణ-మర్కుక్**

రానున్న ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావును గెలిపించాలని బిజెపి మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో బిజెపి ఇంటింటి ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ ఎల్లు రామిరెడ్డిసాయిబాబ , సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య, ఉపాధ్యక్షులు తాడూరి మహేష్ గౌడ్ ,కొమురయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ సింగ్ ,మాజీ అధ్యక్షులు రమేష్ గుప్తా, బిజెపి నాయకులు కుంట సత్యం, దామరకుంట బూత్ అధ్యక్షులు బోయిని రాజు, సిహెచ్ రాజు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు గోపాల్ ,బీసీ మోర్చా అధ్యక్షుపంచ మధు, కార్యదర్శి మహేందర్,ఎస్ వెంకటేష్ ,సిహెచ్ నర్సింలు, అంజనేయులు ,గుట్ట కింది మల్లేశం, రాములు, ఐలేని , బాలరాజు, శీను, పత్తి మల్లేష్ తదితరులు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 03 మే 2024 | www.navatelangana.com

## ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ అన్నారు. గురువారం హుస్నాబాద్ లోని అరేపల్లి లో పోచమ్మ బోనాల కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, వైస్ చైర్మన్ ఐలేని అనిత రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్,మాక్ పోలింగ్ పై అవగాహన

నవతెలంగాణ -దుబ్బాక



పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్ లో పీ ఓ, ఏ పీ ఓ అధికారులకు అందిస్తున్న శిక్షణ తరగతుల్ని జిల్లా అదనపు కలెక్టర్,దుబ్బాక ఏఆర్ఓ గరిమా అగ్రవాల్ పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్,మాక్ పోలింగ్ ప్రక్రియ ఎలా నిర్వహించాలో చెబుతూ అవగాహన కల్పించారు. ఈవీఎం మెషిన్ బ్యాలెట్ యూనిట్,వీవీ ప్యాట్ మెషిన్ లలో పేపర్ అమర్చే విధానం,కంట్రోల్ యూనిట్ ఆపరేటింగ్ చేసే విధానం వంటి పలు దశల గురించి సూచనలిస్తూ పలువురి సందేహాలు నివృత్తి చేయడం జరిగింది.ఏఏఆర్ఓ నల్ల వెంకటరెడ్డి,పలువురు ఉన్నారు.

## జిల్లాలో 2498 ఈవీఎం బ్యాలెన్సింగ్ యూనిట్ల కేటాయింపు

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేటటౌన్, సిద్దిపేట



లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అదనంగా ఎలక్షన్ కమిషన్ నుంచి జిల్లాకు వచ్చిన 2498 ఈవీఎం బ్యాలెన్సింగ్ యూనిట్లను గురువారం కలెక్టర్ కార్యాలయంలో పొలిటికల్ పార్టీల ప్రతినిధి సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి ఎం.మను చౌదరి సప్లమెంటరీ ర్యాండమేజేషన్ నిర్వహించారు. జిల్లాలో 4 శాసనసభ నియోజకవర్గాలకు హుస్నాబాద్ కు 380, సిద్దిపేటకు 682, దుబ్బాకకు 632, గజ్వేల్ కు 804 బ్యాలెన్స్ యూనిట్లను కేటాయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## శత శాతం పోలింగే లక్ష్యం : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-దుబ్బాక



భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శత శాతం పోలింగే లక్ష్యంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా అదనపు కలెక్టర్,దుబ్బాక రిటర్నింగ్ అధికారి గరిమా అగ్రవాల్ అన్నారు. గురువారం దుబ్బాక, మిరుదొడ్డి మండల కేంద్రాల్లో హెూం పోలింగ్ జరుగుతున్న తీరును ఆమె పరిశీలించారు .హెూం పోలింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న వృద్దులు,వికలాంగుల ఇండ్ల వద్దకే ఎన్నికల సిబ్బంది వస్తారన్నారు. ఎన్నికల సిబ్బందికి సహకరించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.వారి వెంట ఏఏఆర్ఓ నల్ల వెంకటరెడ్డి,దుబ్బాక మున్సిపల్ కమిషనర్ కే.రమేష్ కుమార్,పలువురు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## గుడి నిర్మాణానికి సహకరించిన దాతలకు సన్మానం

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని మహంకాళమ్మను నంగునూరు సొసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్, సిద్దన్నపేట ఎంపీటీసీ బెదురు తిరుపతి గురువారం దర్శనం చేసుకున్నారు. మొదటి సారి దైవ దర్శనం చేసుకోవడానికి వచ్చిన అతిథులకు రెడ్డి సంఘం కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. గుడి నిర్మాణానికి సహకరించినందుకు గాను రెడ్డి సంఘ సభ్యులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు చల్లారం రాజశేఖర్ రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు భూం రెడ్డి, దామోదర్ రెడ్డి, ఎల్లారెడ్డి, గాల్ రెడ్డి, బుచ్చి మల్లారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పగూడెంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-మర్కుక్

అమలు కానీ హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు అన్నారు.గురువారం మండల పరిధిలోని ఇప్పలగూడెం గ్రామంలో మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి పి.వెంకట్రామిరెడ్డి కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యమంలో బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, ఎంపిటీసి పోరం మండలాధ్యక్షులు రాజబోయిన కష్ణ యాదవ్, నాయకులు బబ్బూరి రాందాస్ గౌడ్,చాడ సుధాకర్ రెడ్డి, జిలకర రాజు,రాంరెడ్డి, మల్లేశం,తదితరులున్నారు.

## అగ్నిప్రమాదం నుండి అడవిని రక్షించిన పోలీసులు

నవతెలంగాణ-వర్గల్



అర్ధరాత్రి మంటలు చెలరేగి అడవి కాలిన సంఘటన మండలంలోని శాకారం శివారులోని అటవీ ప్రాంతంలో జరిగింది. వివరాల్లోకెళ్తే మండలంలోని శాకారం గ్రామ శివారులో అర్ధరాత్రి సమయంలో మంటలు చెలరేగడంతో స్థానికులు 100 నెంబర్ కి డయల్ చేశారు. సూపర్వైసింగ్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న సీఐ లతీఫ్, గౌరారం ఎస్సై శివకుమార్ వెంటనే ఫైర్ సిబ్బందితో కలసి 3 కిలోమీటర్లు మేరకు కాలుతున్న అడవిని ఆర్పారు. మంటలు ఆర్పడం కొంచెం ఆలస్యమైతే దగ్గరలోని సోలార్ కంపెనీలో అగ్ని ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నది. సకాలంలో పోలీసులు మంటలు ఆర్పడం వలన భారీ అగ్నిప్రమాదం తప్పింది.

## వ్యక్తుల వ్యత్యాసంతోనే గైర్హాజర్..

- పత్రికలో వచ్చిన వార్త అవాస్తమని జెడ్పీటీసీ కవిత వాఖ్యలు

నవతెలంగాణ-బెజ్జంకి



బీఆర్ఎస్ పార్టీలో కొందరు వ్యక్తులు వ్యవహరిస్తున్న వ్యత్యాసంతోనే పార్టీ కార్యక్రమాలకు గైర్హాజర్ అవుతున్నానని జెడ్పీటీసీ కనగండ్ల కవిత గురువారం తెలిపారు. మతోన్మాదంతో ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న బీజేపీ పార్టీలో చేరుతున్నట్టు ఓ పత్రిక ప్రచురించిన వార్త పూర్తి అవాస్తవమని..ప్రజా క్షేమానికి పార్టీలు,పదవులు అవసరం లేదని.. అనునిత్యం ప్రజలతో మమేకమై ఉంటానని జెడ్పీటీసీ కవిత స్పష్టం చేశారు.

## దుబ్బాకలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ -దుబ్బాక

పురపాలిక కేంద్రంలోని 18 వ వార్డులో బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు తుమ్మ భానుచందర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామారెడ్డికి మద్దతుగా గురువారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించామన్నారు.

## మల్లన్న దయతో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

నవతెలంగాణ- దుబ్బాక



తన ఆరాధ్య దైవమైన రేకులకుంట మల్లన్న స్వామి దయతో పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని, ఆయన దయతోనే తాను ఎమ్మెల్యేగా గెలిచానని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పారు. గురువారం పురపాలికలోని మల్లాయిపల్లి ఒకటో వార్డు పరిధిలో గల , శ్రీ రేకులకుంట మల్లికార్జున స్వామి ఎల్లమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,1 వ వార్డు కౌన్సిలర్ నిమ్మ రజిత గిరి,ఒగ్గు పూజారులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఎమ్మెల్యే మాట్లాడారు.మల్లికార్జున స్వామి పేరిట రిజర్వాయర్ నిర్మించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,జెడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి,పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలున్నారు.

## వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



- బిఆర్ఎస్ పార్టీ రాష్ట ప్రధాన కార్యదర్శి
- వేలేటి రాధాకృష్ణ శర్మ

నవతెలంగాణ-కొండపాక

బిఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ కోరారు. గురువారం రోజున ఉమ్మడి కొండపాక మండల పరిధిలోని దుద్దెడ,రవీంద్ర నగర్ , విశ్వనాథ్ పల్లి, లకుడారం, ముద్దాపూర్ గ్రామాలలో బారాస ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతం పేరుతో ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ జాగతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, మాజీ ఎంపీపీలు రాగల దుర్గయ్య, బొద్దుల కనకయ్య, రాధా కిషన్ రెడ్డి, మంచాల శ్రీనివాస్, దోమల ఎల్లం, పెద్దఅంకుల శ్రీనివాస్, గురజాడ బాలాజీ, చిలుముల రామ్మోహన్, కోడెల మల్లేశం, కొంద్రు రవి, పిల్లి నాగరాజు, బాల బ్రహ్మం, గోనే శ్రీనివాస్, పబోజు భాస్కర్, గొట్టి ఐలయ్య, వెంకటేశం, ఏమల్ల రాజిరెడ్డి, రాముల యాదగిరి, మంద శ్రీనివాసరెడ్డి, గుండెల్లి ఆంజనేయులు, సంజీవరెడ్డి, పెరుగు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసిన బీజేపీ

- బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు సిగ్గుచేటు
- కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో విఫలం
- జెడ్పిటిసి బాలు యాదవ్

నవతెలంగాణ-వర్గల్



కేంద్రంలో అధికారం కోసం బీజేపీ సర్కార్ రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తోందని జెడ్పిటిసి బాలు యాదవ్ అన్నారు. గురువారం వర్గల్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో పట్టు నిలుపుకునేందుకు, కాంగ్రెస్ సారథ్యంలోని రేవంత్ సర్కార్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లాను సస్యశ్యామలం చేసిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మంచి మద్దతు లభిస్తోందని స్పష్టం చేశారు. అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే రూ 2 లక్షల పంట రుణమాఫీ, ఉద్యోగ నోటిఫికేషన్లు, పెన్షన్ల పెంపు, నిరుద్యోగ భృతి, కళ్యాణ్ లక్ష్మితో పాటు తులం బంగారం తదితర హామీలు గుప్పించిన ప్రస్తుత ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని ఎద్దేవా చేశారు. గజ్వేల్ అభివద్ధికి గత బీఆర్ఎస్ సర్కార్ రూ 170 కోట్లు మంజూరీ చేయగా, ఆ పనులు రద్దు చేయడం సిగ్గుచేటన్నారు. కష్టాలకు కేసిఆర్ పరిష్కారం చూపుతారన్న ఆశతో ప్రజలు అభ్యర్థి వెంకట్రారెడ్డికి మద్దతుగా నిలుస్తున్నట్టు తెలిపారు.

## 'మే 4న చలో ఇందిరా పార్క్'



నవతెలంగాణ-గజ్వేల్: మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఎస్సీ నియోజకవర్గ స్థానాల్లో కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క ఎంపీ సీటు ఇవ్వకుండా మాదిగలను ఘోరంగా అవమానించినందుకు నిరసన గా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మే 4న ఇందిరా పార్కు వద్ద మాదిగల ఆత్మగౌరవ సభ నిర్వహిస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు కృష్ణ, రాములు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థకు అధ్యక్షులు మందకృష్ణ మాదిగ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు హాజరుకానున్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు మాధవి ,ఎమ్మార్పీఎస్ గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ శనిగారి రమేష్,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మని మహేష్,ములుగు మండల అధ్యక్షుడు కొక్కొండ నర్సింహులు,నాయకులు పైసా బాబు,దినేష్,మహేష్, తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన తాజా, మాజీ ప్రజాప్రతినిధులు

- మండల నాయకుల పైనే గుర్రు

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలంలో గత కొన్ని మాసాల నుండి బీఆర్ఎస్ నాయకత్వంపై విసుగు చెంది ఉగిసలాటలో ఉన్న తాజా, మాజీ ప్రజాప్రతినిధులు ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం రాత్రి సిద్దిపేట నియోజకవర్గం పార్లమెంటరీ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అసంతృప్తితో ఉన్న మరికొంతమందికి తాజా, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మూడు, నాలుగు రోజుల్లో చేరాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. మండల స్థాయి,నియోజకవర్గ స్థాయి నాయకులు చేరికలకు అడ్డు చెప్పినప్పటికీ రాష్ట్ర అధినాయకత్వం వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో ఎంతమంది చేరితే పార్టీకి అంత బలం చేకూరుతుందనే ఉద్దేశంతో చేరికలకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. గత రెండు మాసాల నుండి అయోమయానికి గురై తటస్థంగా ఉన్న గట్ల మల్యాల తాజా, మాజీ సర్పంచ్ తిప్పని రమేష్, అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కర్ర కంటి రవీంద్ర చారి, కోనాయిపల్లి తాజా, మాజీ సర్పంచ్ ఆరగొండ వెంకటేశం, బద్దిపడగ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తడిసిన కొండల్ రెడ్డి, బీజేపీ చెందిన సీనియర్ నాయకుడు కిష్టయ్య తోపాటు మరి కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే మాదిరిగా ఖానాపూర్ గ్రామానికి చెందిన గూడెపు కనకయ్య, వెంకటాపూర్ గ్రామానికి చెందిన రేకులపల్లి భాస్కర్ రెడ్డి తో పాటు తిమ్మాయపల్లి గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మైనంపల్లి హనుమంతరావు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వీరి చేరికతో కాంగ్రెస్ పార్టీలో చేరడానికి అన్ని దారులు తెరిచినట్లు అయ్యాయి. రాబోయే వారం రోజుల్లోనే నంగునూరు మండలం నుండి తాజా, మాజీ సర్పంచులు బీఆర్ఎస్ సీనియర్ నాయకుల చేరికలు ఉంటాయని సమాచారం. అదే కాకుండా నంగునూరు మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన ముదిరాజులు ఇప్పటికే గుట్టుచప్పుడు కాకుండా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపడానికి సిద్ధమవుతున్నారు. ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం సిద్దిపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎప్పటికైనా ఎగరాలని పట్టుదలతో పనిచేసే నాయకుల కోసం దష్టి పెట్టింది. కార్యకర్తలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా వారికి ధైర్యం ఇవ్వడం కోసమే సిద్దిపేటలో ఎల్లవేళలా అందుబాటులో ఉండేందుకు మైనంపల్లి హనుమంతరావును రంగంలోకి దించినట్లు తెలుస్తోంది. దీంతో కొంతమంది బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ధైర్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.

## మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ -దుబ్బాక



"ఈ ఎన్నికలు చాలా కీలకమైనవి.పార్లమెంటులో మాట్లాడాలంటే హిందీ,ఇంగ్లీష్ తప్పనిసరి రావాలి.కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ఆరో తరగతి కూడా పాస్ కాలేదు.బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి కలెక్టర్ చదివిండు.అతనికి మాట్లాడగల సామర్థ్యం ఉంది. మనకు రావాల్సిన నిధుల్ని రాబట్టగల సత్తా ఉంది.కాంగ్రెస్,బీజేపీ మాయ మాటలు నమ్మి ఆగం కావొద్దు.మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే.కేసీఆర్ కు అండగా నిలిచి వెంకట్రామారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి" అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. వెంకట్రామారెడ్డికి మద్దతుగా గురువారం దుబ్బాక మండల పరిధిలోని రాజక్కపేటలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్,బీజేపీ లు మోసపూరిత వాగ్దానాలు చేసి గెలవాలని చూస్తున్నారని, వారి మాయ మాటల్ని నమ్మవద్దన్నారు. అలవికాని హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేసిన రఘునందన్ రావు తన చేతిలో 2 సార్లు ఓడిపోయాడని గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ మెదక్ ఎంపీగా పోటీచేస్తున్న అతన్ని,తెలంగాణ రైతులను గోస పెడుతున్న కాంగ్రెస్ ను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి,రాజక్కపేట ఎంపీటీసీ రాధా మనోహర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పెరుగు పద్మ పర్వతాలు యాదవ్,బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు మోహన్ రెడ్డి,బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ భూంపల్లి మనోహర్ రావు,రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి,కోమటిరెడ్డి వెంకట నరసింహ రెడ్డి,రజనీకాంత్ రెడ్డి,కత్తి కార్తీక గౌడు,పలువురు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలి



నవతెలంగాణ-నంగునూరు: ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధిస్తూ ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చుటకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని జిల్లా పంచాయతీ అధికారి దేవికి దేవి సూచించారు. గురువారం నంగునూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ కూలీలకు, డ్వాక్రా గ్రూప్ మహిళలకు ప్లాస్టిక్ వాడకం పై అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి చంద్రకళ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులకు బదులుగా సహజంగా లభించే మోతుకు ఆకులతో ఒక్కొక్కరు 2 విస్తరాకులు కుట్టి, విస్తరాకుల వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్లాస్టిక్ వల్ల వచ్చే రకరకాల వ్యాధుల అవగాహన కల్పించారు. అనంతరం విస్తరాకులలో టిఫిన్ వడ్డించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ అశోక్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింగరావు, దేవులపల్లి రాజమౌళి, వెంకట్ నర్సు, ఉపాధి హామీ కూలీలు, సీఏలు గ్రామ పంచాయితి సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ వ్యతిరేక శక్తులను ఓడిద్దాం



- దళిత సంఘాల ఐక్యకార్యారణ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం

నవతెలంగాణ-సిద్దిపేట

మనిషిని మనిషిగా చూడకుండా నిరాకరించిన మనువాదాన్ని ఓడించి, ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, సామాజిక ఆర్థిక, రాజకీయ న్యాయన్ని అందిస్తున్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని దళిత సంఘాల ఐక్యకార్యారణ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం అన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణ వేదిక అధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సు గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో రాజ్యాంగాన్ని రక్షించే పార్టీలకు మాత్రమే ఓటు వేయాలని, రాజ్యాంగ వ్యతిరేక శక్తులకు ఓట్లు వేయద్దని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ పునాదుల మీదనే పాలించబడుతున్న పార్లమెంట్ వ్యవస్థను తప్పు పట్టాలని చూస్తున్న బీజేపీ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల నేత జగన్ మాట్లాడుతూ, గత పదేండ్లుగా మోడి ఇచ్చిన ఏ హామీని నేరవెర్చలేదన్నారు. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సత్తయ్య మాట్లాడుతూ రాజ్యాంగ, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కేంద్ర పాలకులు కాలరాస్తున్నారన్నారు. ఈ సమావేశంలో బీడ రాయులు, పల్లెటూరి ప్రసాద్, కోదాటి శ్రీనివాస్, రవి బాబు, కాశపాక రాజేందర్, భీమ్ రావ్, ప్రశాంత్, నవీన్ గౌడ్, కామన్ నగేష్, జంగిరపు యెల్లేష్, శ్రీనివాస్ యాదవ్, రాజలింగం, శ్రీనివాస్, చింతల మల్లేశం, లింగయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జోరుగా ప్రచారం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య ఆదేశానుసారం గురువారం మండల కేంద్రంతో పాటు కుందన్వానిపల్లి, గౌరవెల్లి, గండిపల్లి, మల్చేర్ తండా, నందారం, పోతారం(జె )గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలో కాంగ్రెస్ జెండా ఎగరబోతోందని, కరీంనగర్ పార్లమెంటులో వెలిచాల రాజేందర్ రావు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంగపెల్లి ఐలయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాము, సొసైటీ డైరెక్టర్ బండి కుమార్, మాజీ ఎంపీటీసీ భాస్కర్, బైరగోని శ్రీనివాస్, సుగుర్తి బాలరాజు, బొమ్మ కనకయ్య, బంధారపు శ్రీనివాస్, చొక్కం గణేష్, లింగంపల్లి సారయ్య, మల్లారెడ్డి, పీరెల్లా లింగమూర్తి, మునిరాజు, సాగర్, ఓగులవేణి రవి, రాజవీరు, సమ్మయ్య, వంగపల్లి రాజు, లింగాల సురేందర్, పెరుక హర్షవర్ధన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.